

వైఎస్ఆర్

పిల్లలతో పనులు చేయించడం చట్టరీత్యా నేరం

కడప : పిల్లలతో పనులు చేయించడం చట్టరీత్యా నేరమవుతుందని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. కవిత అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఉర్దూ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ దేశంలో మైనార్టీల హక్కుల దినోత్సవం గురించి వివరించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మైనార్టీల హక్కులు, మైనారిటీల హక్కులను రక్షించే బాధ్యత గురించి వివరించారు. జువినల్ జస్టిస్ యాక్ట్, ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015 వివరించారు. ఉచితంగా న్యాయ సహాయం గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉర్దూ బాలుర హై స్కూల్ హెడ్మాస్టర్ పుష్పలత, టీచర్లు. విద్యార్థులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక
పెద్దదర్గా

ప్రత్యేక ప్రార్థనల్లో సిఎం జగన్ మోహన్‌రెడ్డి



పూల చదర్‌ను సమర్పిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి



పెద్ద దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న సిఎం జగన్



అఫ్జల్‌ఖాన్ కుమారుడి వివాహ వేడుకల్లో ముఖ్యమంత్రి

ప్రజాశక్తి-కడప అర్బన్/కడప/వేంపల్లె

మత సామరస్యానికి ప్రతీకగా అమీన్‌పీర్ పెద్దదర్గా వెలుగొందుతోందని ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా తొలిరోజు శుక్రవారం దర్గాను సందర్శించారు. దర్గా ప్రతినిధులు దర్గా సంప్రదాయ లాంఛనాలతో జగన్‌కు ఘనంగా స్వాగతం పలికారు. పీఠాధిపతి హరిపుల్లా హుస్సేని, దర్గా కమిటీ సభ్యులు ఆహ్వానించారు. అనంతరం ముజావర్లు పూలు, వస్త్ర చాదర్, సుగంధ పరిమళాల అత్తరుతో కూడిన తట్టను ముఖ్యమంత్రికి అందజేయగా ఆయన తలపై పెట్టుకుని దర్గా లోపలికి ప్రవేశించి సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గా గ్రంథాలయంలో ముఖ్యమంత్రికి పీఠాధిపతుల దర్గా విశిష్టత, ప్రాశస్త్యాన్ని, చారిత్రక వైభవాన్ని వివరించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకైన దర్గాను సందర్శించడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ దర్గా ఖ్యాతి ప్రపంచ వ్యాప్తంగా పరిమళిస్తున్నాయంటే కులమత తేడాలు లేకుండా ప్రజలంతా ఐక్యంగా భాగస్వామ్యం కావడమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. తను పుట్టిన సొంత జిల్లాలో ఇలాంటి మహత్తరమైన, మహిమాన్వితమైన దర్గా ఉండడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. భగవంతుడి ఆశీస్సులతో అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు అందివ్వగలుగుతున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా, కడప ఎంపీ వైఎస్. అవినాష్‌రెడ్డి, నగర మేయర్ సురేష్ బాబు, కలెక్టర్ వి.విజయ్ రామరాజు, ఎస్‌పి అన్బురాజన్, నగర పాలక కమిషనర్ జిఎస్ఎస్ .ప్రవీణ్ చంద్, వక్ఫ్ బోర్డు చైర్మన్ ఖాదర్ బాషా, దర్గా మేనేజర్ ఎస్ఎ ఒడి అలీఖాన్, ముజావర్ అమీర్, దర్గా కో–ఆర్డినేటర్ కుతుబుద్దీన్, నగర డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగం, హజ్‌హౌస్ చైర్మన్ గౌసుల్లాజం, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖాధికారులు, అహ్మద్ బాషా, షేక్ ఉమేర్, రెవెన్యూ శాఖాఅధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటుకున్న సిఎం జగన్

కడప పర్యటనలో సిఎం జగన్‌ను కలిసి తమ కుమారుడి అనారోగ్య సమస్యను భూమాయపల్లె గ్రామానికి చెందిన ఓబులేసు వివరించారు. కడపలో రోజూ కూలీపనికి వెళుతూ జీవనం సాగిస్తున్నానని, తన కుమారుడు నరసింహ (12 సంవత్సరాలు) నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తమ ఇబ్బందిని ముఖ్యమంత్రికి చెప్పుకున్నారు. వెంటనే స్పందించిన సిఎం నరసింహ కుటుంబానికి వెంటనే రూ.లక్ష ఆర్థిక సాయం చేయాలని, ఆ బాలుడి వ్యాధికి మెరుగైన చికిత్సకు ఎంత ఖర్చు అయినా, ఎక్కడైనా సరే చేయించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. సిఎం స్పందనతో బాధిత కుటుంబం సంతోషాన్ని వ్యక్తం చేసింది. తమ సమస్యపై ఇంత త్వరగా ముఖ్యమంత్రి స్పందించడం జీవితాంతం మరువలేమన్నారు. సిఎం ఆదేశాలతో వెంటనే రూ.లక్ష ఆర్థిక సాయం అందించనున్న కలెక్టర్ విజయరామరాజు తెలిపారు.

వధూవరులను ఆశీర్వదించిన సిఎం

వైసిపి రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ కుమారుడు రషీద్ ఖాన్ వివాహ వేడుకల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శుక్రవారం పాల్గొన్నారు. ఊటుకూరు వద్ద మాధవి కన్వెన్షన్ సెంటర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. నివాసంలో ఇటీవల వివాహం చేసుకున్న పరిశ్రమల సలహాదారు రాజోలి వీరారెడ్డి కుమారుడు సాయిశరణ్‌రెడ్డిని ఆయన నివాసానికి వెళ్లి నూతన వధూవరులు ఆశీర్వదించారు.

ఇడుపులపాయలో సిఎం బస

కడప, కమలాపురం కార్యక్రమాలను ముగించుకుని శుక్రవారం సాయంత్రం 5.51 గంటలకు సిఎం జగన్ ఇడుపులపాయకు చేరుకున్నారు. ఇడుపులపాయలోనే రాత్రి బస చేశారు. హెలీప్యాడ్ వద్ద ఉన్న వైసిపి నేతలను పేరు పేరునా పలకరించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సిఎం ఇడుపులపాయలో బస చేయడంతో అనుమతి ఉన్న వారినే లోనికి అనుమతిస్తున్నారు. సమీపంలోని శేషాచల అడవుల్లో పోలీసులు గస్తీ ముమ్మరం చేశారు.

ప్రగతిని పరుగులుపెట్టిస్తా

- రూ.150 కోట్లతో 'కొప్పర్తి'కి పైప్‌లైన్
- రూ.905 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- రూ.13.60 కోట్ల చెన్నూరు చక్కెర పరిశ్రమ ఉద్యోగుల బకాయి విడుదల
- కమలాపురం బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్





కమలాపురం బహిరంగ సభలో మాట్లాడుతున్న జగన్, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ముఖ్యమంత్రి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా ప్రగతికి పునాధులు పడుతున్నాయని, కొప్పర్తి పారిశ్రామికవాడలో మౌలిక వసతుల కల్పన, జనవరి చివరి వారంలో జిందాల్ యాజమాన్యం జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు పనుల ప్రారంభోత్సవానికి హాజరవబోతున్నానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కడపలోని పెద్దదర్గా సందర్శన అనంతరం కమలాపురంలో నిర్వహించిన అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొని ప్రసంగించారు. జిల్లాలో ఆరు వేల ఎకరాల్లో కొప్పర్తి పారిశ్రామికవాడ అభివృద్ధి పరచడంతోపాటు మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టామన్నారు. కొప్పర్తిలోని వైఎస్ఆర్ ఇఎంసి, మెగా ఇండస్ట్రియల్ హబ్‌ల్లో పరిశ్రమల స్థాపన కారణంగానే భవిష్యత్‌లో మూడు లక్షల ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కొప్పర్తిలో రూ.277 కోట్ల పార్క్ అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. కొప్పర్తి నుంచి కృష్ణపట్నం పోర్టు రైల్వేటెర్మినల్, కార్గో, రూ.34 కోట్లతో ఎగ్జిక్యూటివ్ సెంటర్ నిర్మాణం వంటి సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. కమలాపురం మున్సిపాలిటీని నగర పాలక పంచాయతీగా అప్‌గ్రేడ్ చేస్తున్నామన్నారు. రూ.34 కోట్లతో రాయలచెరువు నుంచి పాతకడప రోడ్డు గుండా కమలాపురం, రామనపల్లికి అనుసంధానం చేస్తున్నామని తెలిపారు. రూ.87 కోట్లతో కమలాపురం నుంచి పాత కడప వరకు బైపాస్‌రోడ్డు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రూ.39 కోట్లతో రైల్వేఓవర్‌బ్రిడ్జి, రూ.82 కోట్లతో భూసేకరణతో కలిపి పాపాఘ్నినదిపై బ్రిడ్జి, రూ.3.82 కోట్లతో కూడిన ఖాజీపేట కమలాపురం– సంబటూరు రహదారి పనుల్ని ఆగష్టు నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. రూ.22 కోట్లతో వల్లూరు– ఆదినిమ్మాయపల్లి–పుష్పగిరి రహదారి, రూ.ఎనిమిది కోట్లతో కోగటం–పాయసంపల్లి, రూ.82 కోట్లతో పాపాఘ్ని నదిపై బ్రిడ్జి పనులు చేపట్టనున్నామని తెలిపారు. రూ.213 కోట్లతో జిఎన్ఎస్ఎస్ ఫేజ్–1 లోని ప్యాకేజీ–2 పెండింగ్ పనుల్లో భాగమైన సర్వరాయసాగర్, వామికొండ సాగర్ డిస్ట్రిబ్యూటరీస్, డ్రెయిన్‌లను చేపడతామని, ఫలితంగా 35 వేల ఎకరాలు సాగులోకి వస్తాయని తెలిపారు. రూ93 కోట్లతో పురపాలక, పట్టణాభివృద్ధి, ప్రజారోగ్య పనులకు వెచ్చిస్తామన్నారు. రూ.36 కోట్లతో బిసి బాలుర గురుకుల పాఠశాల భవన నిర్మాణం, రూ.15కోట్లతో రాష్ట్ర సహకార బ్యాంకు కార్యాలయం ఏర్పాటు చేస్తామని తెలిపారు. కొత్త సంవత్సరంలో సంక్రాంతి పండుగ అనంతరం జిందాల్ పరిశ్రమ యాజమాన్యంతో కలిపి ఉక్కు పరిశ్రమ నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి హాజరవుతానని తెలిపారు. గత ప్రభుత్వం వృద్ధాప్య పింఛన్ రూ.1000 ఇచ్చే వారని, అది కూడా మూడు నెలలకు ఒకసారి చెల్లించేవారని, ప్రస్తుతం వైఎస్ఆర్ పెన్షన్ కానుక ప్రతినెలా ఇంటింటికీ వచ్చి ఇస్తున్నారని తెలిపారు. ఇదేతరహాలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు కార్పొరేషన్ రుణాల పేరుతో జన్మభూమి కమిటీలు లంచాలు తీసుకుని ఇష్టానుసారంగా గ్రామానికి ఇద్దరో, ముగ్గురికో ఇచ్చే వారని ఎద్దేవా చేశారు. గత పాలనలో అదే బడ్జెట్, ప్రస్తుతమూ అదే బడ్జెటేనని, వచ్చిన మార్పల్లా ముఖ్యమంత్రి మారడమేనని చెప్పారు. వ్యవస్థలో తెచ్చిన మార్పు కారణంగా ఎలాంటి వివక్షా, లంచాలకు ఆస్కారం లేకుండా డిబిటి విధానంలో అక్కచెల్లెమ్మల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. మూడున్నరేళ్ల తన పాలనలో మేనిఫెస్టోలోని 98శాతం హామీలను నెరవేర్చామన్నారు. ఎన్నికల ప్పుడు మాయమాటలు చెప్పి మేనిఫెస్టోలను చెత్తబుట్టలో పడేసే వారిలో మాయలో పడొద్దని చెప్పారు. 13.60 కోట్ల చెన్నూరు సుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగుల పెండింగ్ బకాయిలను విడుదల చేశామని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రారంభోత్సవాలు చేయడానికే వస్తానని పేర్కొన్నారు. అంతకుముందు కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథరెడ్డి ప్రసంగించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలం సురేష్, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రఘు రామిరెడ్డి, డాక్టర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ సుధారాణి, మేడా మల్లికార్జునరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వ్యవసాయ సలహాదారు తిరుపాల్‌రెడ్డి, ఆప్కోస్ ఛైర్‌పర్సన్ ఉషా రాణి, జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.





కడప ఆర్తీ ఇంగ్లీష్ మీడియం, కలసపాడు సెయింట్ ఆంటోనీస్ పాఠశాలల్లో వేడుకలు

పాఠశాలల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి- పోరుమామిళ్ళ

పట్టణంలోని సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ప్రిన్సిపల్ సునందారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెమి క్రిస్మస్ వేడుకలు విద్యార్థులతో అధ్యాపకులచే ఘనంగా నిర్వహించడం సంతోషకరమని చెప్పారు. ప్రతి ఒక్కరూ పండుగను ఆనందంగా జరుపుకోవాలన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరింపజేశాయి. క్రిస్మస్ తాత వేషధారణలతో విద్యార్థులు కానుకలను ఇచ్చి అలరించారు. సెయింట్ ఆంటోనీస్ స్కూల నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీగా మేరీ క్రిస్మస్ హ్యాపీ క్రిస్మస్ అంటూ నినాదాలు చేస్తూ ప్రజలకి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సుధీర్ రెడ్డి, జడ్‌పిటిసి ముత్యాల ప్రసాద్, ఎంపిటిసిలు కల్యకూరి రమణ, మహబూబ్ పీర్, ఆదిబొయిన కొండయ్య, పాల శ్రీనివాసులు రెడ్డి, నాగరాజు అధ్యాపకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. **కలసపాడులో..** మండలంలోని సెయింట్ ఆంటోని ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలను పాఠశాల చైర్మన్ చిత్తా బాల్‌రెడ్డి, జయమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. క్రీస్తు జననం నాటిక అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చిత్త రాజశేఖర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు, చిత్త ప్రభావతి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. **కడప నగరంలోని ఆర్తీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో..**ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పిల్లలకు క్రిస్మస్ పండుగ విశిష్టతను తెలుపుతూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నాటా సభ్యులు అమెరికా నుంచి హాజరు అయ్యారు. ప్రత్యేక అతిథిగా డాక్టర్ శ్రీనివాసులురెడ్డి, చిల్డ్రన్ ఫర్ చిల్డ్రన్ ప్రతినిధిగా అభిరామ్ పాల్గొన్నారు. ఆర్తీ సెక్రటరీ దుర్గకుమారి పిల్లలకు అభినందనలు తెలిపారు. ఆర్తీ హోం అధ్యక్షులు సంధ్య క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. నాటా సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య

ఇఎస్ఐ, పిఎఫ్ చెల్లించని సంస్థలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కడప/ కడప అర్బన్

జిల్లా వ్యాప్తంగా ఇఎస్ఐ, పిఎఫ్ చెల్లించని సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అసంఘటిత కార్మికులు మరియు ఉద్యోగుల కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఇఎస్ఐ, పియఫ్ ప్రభుత్వ అదికారుల నిర్లక్షం వల్ల కార్మికులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. చెల్లించని సంస్థలు, కాంట్రాక్టర్ల ఆఫీసులపై తనిఖీలు చేయడం అధికారులు ఎప్పుడో మరిచారని పేర్కొన్నారు. యాజమాన్యాలు ఇచ్చే వివరాల ప్రకారం మాత్రమే ఇఎస్ఐ, పిఎఫ్ చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు. కొన్ని సంస్థలు అయితే కనీసం 40 నుంచి 50శాతం కార్మికులకు ఇఎస్ఐ చెల్లించడం లేదన్నారు. అధికారులు ఇప్పటికైనా అటువంటి సంస్థలప చర్యలు తీసుకుంటే మిగతా వారు అయినా సక్రమంగా చెల్లించడానికి అవకాశముంటుందని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో కమలాపురం ఎఐయు డబ్ల్యు ఇసి అధ్యక్షులు జాధవ అశోక్‌రావు, ఉదయ్ పాల్గొన్నారు.

ప్రిలిమ్స్ సమయం పెంచాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి- కడప అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు వయోపరిమితి రెండు సంవత్సరాల పెంపును స్వాగతిస్తున్నామని, వీటితో పాటు అభ్యర్థులు ప్రిలిమ్స్‌కు సన్నద్ధం అయ్యేందుకు గడువు కూడా పెంచితే ఉపయోగకరంగా ఉంటుందని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాలశివకుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివైఎఫ్ఐ, ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ పోరాట సమితి నిర్విరామ పోరాట ఫలితమే ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు వయోపరిమితిని రాష్ట్ర ప్రభుత్వం పెంచిందన్నారు. అయితే పరీక్షకు సన్నద్ధం అయ్యే వారికి 50 రోజుల సమయం సరిపోదని సిలబస్ కూడా పూర్తవ్వదని, ప్రిలిమ్స్ సమయం కూడా పెంచాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం వయోపరిమితి పెంచి అభ్యర్థులకు న్యాయం చేశామని అంటే సరిపోదని, జైలు వార్డెన్,ఫైర్ పోస్టులు కూడా భర్తీ చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో పోలీసు శాఖ లో 21 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. వాటి భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో నగర అధ్యక్షులు షాకీర్, నగర ఉపాధ్యక్షులు విజయ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శివకుమార్



పునర్నియామక పత్రం అందజేస్తున్న చైర్‌పర్సన్ ఉషారాణి

ఉద్యోగులకు పునర్నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రభుత్వం గ్రంథాలయ ఉద్యోగుల విరమణ వయస్సు 60 సంవత్సరాల నుంచి 62 సంవత్సరాలకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆమేరకు వైఎస్ఆర్ జిల్లా గ్రంథాలయం సంస్థలో రమణ చేసిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవడానికి చైర్ పర్సన్ ఉషారాణి పునర్నియామక పత్రలను ఉద్యోగులకు అందజేశారు. గ్రేడ్–1 ఉద్యోగి రామనాథరెడ్డి, రికార్డ్ అసిస్టెంట్ కె. శ్రీనివాసులు ఈ ఏడాది మేలో విరమణ పొందారు. ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు వీరిని తిరిగి విధుల్లోకి తీసుకున్నారు. కార్యక్రమములో జిల్లా గ్రంథాలయం సంస్థ కార్యదర్శి ఎస్ అమీరుద్దీన్, ఉప గ్రంథాలయాధికారి, పవన్ కుమార్, అసిస్టెంట్ లైబ్రేరియన్ యన్. బాబ్జి, లైబ్రేరియన్ సుబ్రహ్మణ్యం, సురేష్, కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

నిబంధనల పేరుతో సంక్షేమంలో కోత

ప్రజాశక్తి - కడప అర్బన్

అవ్వ, తాతలకు మనవడిగా ఆదుకుంటానని చెప్పి నమ్మించి మోసం చేసిన జగన్ సంక్రాంతి కానుకగా జిల్లా వ్యాప్తంగా 20 నుంచి 30 వేల పింఛన్లు తొలగించి వారికి ద్రోహం చేశారని టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి హరి ప్రసాద్, నియోజకవర్గం ఇన్‌ఛార్జి అమీర్ బాబు విమర్శించారు. శుక్రవారం నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ అధికారంలో వచ్చినప్పటి నుంచి సంక్షేమ పథకాల అందిస్తున్నామని గొప్పలు చెబుతూ నవరత్నాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. నిబంధనల పేరుతో వేల సంఖ్యలో పింఛన్లు తొలగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పింఛన్లు పెంచుతామని చెప్పి తొలగించడం దుర్మార్గమని మండిపడ్డారు. జిల్లాలో లక్ష 45 వేల పింఛన్లు ఉంటే కొత్త నిబంధనలను సృష్టించి పెంచాలని, తొలగించి అవ్వ తాతలకు తీరని అన్యాయం చేశారన్నారు. త్వరలో రూ.3000 అవుతుందని ఆశపడ్డ అవ్వ తాతలకు ఉన్న పింఛన్లు పోయాయని ఆవేదనకు గురవుతారని పేర్కొన్నారు. జగన్ పాలనకు చరమగీతం వాడేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని తెలిపారు. త్వరలో జగన్ ప్రభుత్వం కూలడం తథ్యమని, ప్రజలకు సంక్షేమం అభివృద్ధి సరిగ్గా జరగాలంటే చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమావేశంలో ఉపాధి హామీ మాజీ కౌన్సిల్ సభ్యుడు పీరయ్య, నగర అధ్యక్షుడు శివ కొండారెడ్డి, బెస్త సాధికారిత నాయకుడు రాంప్రసాద్, ఎస్సీ సెల్ నాయకుడు కొమ్మలపాటి సురేష్, నగర ప్రధాన కార్యదర్శి జయకుమార్, సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు.

ఆర్టీ ఫ్రీ బ్రాండెడ్ జ్యువెలరీ షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని కోటిరెడ్డి సర్కిల్లో ఉన్న మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో ఆర్టీ బ్రాండెడ్ జువెలరీ షోరూమ్ శుక్రవారం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా ఎండిహెచ్ గ్రూప్ చైర్మన్ మల్లిక హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మలబార్ బ్రాండెడ్ బంగారు ఆభరణాలు, డైమండ్స్‌కి చిరునామా అన్నారు. అద్వితీయమైన కళా నైపుణ్యాలతో ఆభరణాలు తయారు చేయడం హర్షణీయమన్నారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్టోర్ హెడ్ లెసన్ మాట్లాడుతూ ఈనెల 23 నుంచి 26 వరకు ప్రదర్శన ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



ఆదరణ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేస్తున్న లక్ష్మయ్య దంపతులు

నిరాశ్రయులకు అన్నదానం

ప్రజాశక్తి - కడప

కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కోటపాటి లక్ష్మయ్య కుమారుడు సుక్రాంత్ కృష్ణ జన్మదినం సందర్భంగా శుక్రవారం కడప నగరం పాత రిమ్స్ లోని ఆదరణ నిరాశ్రయుల వసతి గృహం ఆశ్రమములో ఉంటున్న వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు వై విష్ణు ప్రీతం రెడ్డి హాజరె ముందుగా కేక్ కటింగ్ చేసి తర్వాత అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షుడు వెన్నపూస మధు రెడ్డి, మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు పాలగిరి శివ, ఎన్ఎస్‌యు ఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నంది మండలం విజయ సుశీల్ కుమార్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మామిళ్ళ నరసింహులు, యువజన కాంగ్రెస్ నగర అధ్యక్షుడు దాసరి శివశంకర్, మాస్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మాకు న్యాయం చేయాలి

కడప అర్బన్ : వల్లూరు మండలం చింతల పత్తూరులో తన భూమిలో శ్రీనివాసులురెడ్డి అనే వ్యక్తి అక్రమంగా పైప్ లైన్ వేశారని, ఇది ఏమని అడిగితే తమపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని, వెంటనే చర్యలు తీసుకుని న్యాయం చేయాలని బాధితుడు రఘురాం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయంపై ఎస్‌పికి ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. ఆయన ఆదేశాల మేరకు వల్లూరులో ఆయనపై కేసు నమోదు చేసినా పూర్తి చర్యలు తీసుకోలేదన్నారు. న్యాయం చేయడంలో అలసత్వం వహిస్తే ఈవిషయం సిఎం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.

మానవాళిని రక్షించే జీవ ఇంధనం రసాయన శాస్త్రం

కడప అర్బన్ : పలు ఆరోగ్య సమస్యల నుంచి మానవాళిని రక్షించే జీవ ఇంధనంగా రసాయన శాస్త్రం పనిచేస్తుందని పరిశోధకులు ఉద్ఘాటించారు. 'బయోఫార్మా సిటిక్స్ , నా నో– బయోటెక్నాలజీ రంగాలలో రసాయన శాస్త్ర ఉపయోగాల' పై యోగివేమన విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర శాఖ రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కె.ఎస్.వి. కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. రెండో రోజు శుక్రవారం సదస్సులో టెక్సాస్ విశ్వవిద్యాలయం, అమెరికా, రెయున్ గమ్ విశ్వవిద్యాలయం, కొరియా, ఢిల్లీ విశ్వవిద్యాలయం, వారణాసి బనారస్ హిందూ విశ్వవిద్యాలయం, హైదరాబాద్, ఎస్‌విఎకె లైఫ్ సైన్సెస్ శాస్త్రవేత్తలు పలు అంశాల పై విలువైన పరిశోధన పత్రాలు సమర్పించారు. ముగింపు సమావేశానికి విశిష్ట అతిథిగా హాజరైన వైవీయూ క్యాంపస్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆచార్య శ్రీనివాస్ మాట్లాడుతూ రసాయనశాస్త్రం నియమాలను సరిగా అర్థం చేసుకుంటే అనేక రకాల మానవాళి సమస్యలకు పరిష్కారాలను కనుగొనవచ్చన్నారు. పరిశోధనల్లో రసాయనాలు అత్యంత కీలకమన్నారు. రసాయనశాస్త్ర శాఖ విభాగాధిపతి ఆచార్య ఎ.జి. దాము మాట్లాడుతూ విలువైన పరిశోధన పత్రాలు వచ్చాయన్నారు. సదస్సు నిర్వహణ కమిటీ ప్రతినిధులు, అధ్యాపకులు, స్కాలర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైసిపి పాలనపై ప్రజల్లో అసంతృప్తి

కడప అర్బన్ : వైసిపి పాలనలో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని టిడిపి నగర అధ్యక్షులు శివ కొండారెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలోని ఆర్‌టిసి బస్టాండు వద్ద ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నగర కమిటి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలను రద్దు చేస్తుందని విమర్శించారు. దళితులు, మైనార్టీలు బిసి ల పట్ల వైసిపికి చిత్తశుద్ధి లేదన్నారు. కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు ఇవ్వకుండా పూర్తిస్థాయిలో వివక్షత చూపిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యధర్శి మాసాపేట శివ, క్రిస్టియన్ సేల్ అధ్యక్షులు పేనుబాల ప్రెమ్ కుమార్, నగర విద్యార్థి విభాగం అధ్యక్షులు అనిల్‌కుమార్, నగర ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఓబులేసు, కార్యదర్శి బిల్లా నవీన్ కుమార్, 28 డివిజన్ ఇన్‌ఛార్జి గాజుల పల్లె రాఘవేంద్ర పాల్గొన్నారు.



ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో టిడిపి నాయకులు



బంగారు ఆభరణాలను ప్రదర్శిస్తున్న మల్లిక

గ్రామాల్లో వైద్యం అందించడమే ధ్యేయం

ప్రజాశక్తి - చక్రాయపేట



మాట్లాడుతున్న డాక్టర్ లావణ్య

గ్రామాల్లో వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని డాక్టర్ జి.లావణ్య తెలిపారు. మండలంలోని కల్యూరు పల్లి, కెకెవి పల్లిలో శుక్రవారం ఫ్యామిలీ ఫిజీషియన్ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గ్రామ గ్రామానికి వైద్యం ఉచితంగా అందించడం ప్రభుత్వ ముఖ్యోద్దేశమన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు 65 రకాల మందులతోపాటు 14 టెస్టులతో 104 సహాయంతో ఇంటింటి వద్దకు వెళ్లి వైద్యం అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ప్రజలు హెల్త్ అసిస్టెంట్ వెంగయ్య కోరారు.

సత్యనారాయణ మృతి సినీ రంగానికి తీరనిలోటు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు



సత్యనారాయణతో జింకా (ఫైల్‌ఫోటో)

ప్రముఖ సినీ నటుడు, మాజీ పార్లమెంట్ సభ్యులు కైకాల సత్యనారాయణ మృతి సినీ రంగానికి తీరనిలోటని సాహితీవేత్త జింకా సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. కైకాల సత్యనారాయణ మృతి సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆరు దశాబ్దాల పాటు సినీ రంగంలో పలు విభిన్న పాత్రల్లో కైకాల జీవించి ప్రజల హృదయాల్లో సుస్థిరమైన స్థానాన్ని పొందారన్నారు. పౌరాణిక, జానపద, సాంఘిక, చారిత్రాత్మక వంటి 777 చిత్రాల్లో నటించి ప్రేక్షకుల మెప్పు పొందారని కొనియాడారు. సత్యనారాయణ ప్రొద్దుటూరుకు రెండు సార్లు వచ్చారని, ఆ సమయంలో వారిని సత్కరించే అవకాశం మరువలేని జ్ఞాపకంగా మిగిలిందని జింకా సుబ్రహ్మణ్యం గుర్తు చేసుకున్నారు. సత్యనారాయణ మృతికి సంతాపం తెలుపుతూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని జింకా కోరారు.



చర్చి ప్రతినిధులకు నగదు అందిస్తున్న ఎంపిపి

చర్చికి ఎమ్మెల్యే రూ.6 లక్షల వితరణ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

సోములవారిపల్లె పంచాయతీ ఈశ్వర్‌రెడ్డి నగర్‌లో నూతనంగా నిర్మించిన చర్చికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి రూ.6లక్షలు నగదు వితరణ చేశారు. దొరసానిపల్లెలోని తన నివాసంలో శుక్రవారం ఆయన నగదును చర్చి ప్రతి నిధులకు అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్ఫూర్తితో సమాజంలోని అన్ని కులా లను సోదరభావంతో భావి రెడ్డి స్ఫూర్తితో అందరూ నిలవాలన్నదే తన ధ్యేయమని తెలిపారు. సోములవారి పల్లె ప్రజలు తన రాజకీయ ప్రస్థానం నుండి నాతో నడుస్తున్నరని తెలిపారు. వారు చూపిన ప్రేమ మరువలేనిదన్నారు. వారికి ఎంత చేసినా తక్కువే అవుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి సానబోయిన శేఖర్ యాదవ్, మాజీ సర్పంచు గోపిరెడ్డి రమణయ్య, వైసిపి నాయకులు సెల్ సుబ్బయ్య, చౌటపల్లె లక్ష్మిరెడ్డి, దొరసాని పల్లె పంచాయతీ వైసిపి నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, మునివర, జిల్లా తొగటవీర క్షత్రియ సంఘం అధ్యక్షులు బండారు సూర్యనారాయణ, కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే

ప్రజాశక్తి - మైదుకూరు

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని రైతు నాయకుడు బిపివి ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని మం డలంలోని వని పెంటలో కృషి విజ్ఞానకేంద్రం-2లో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిపి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ రైతు భారతదేశానికి వెన్నుముక లాంటి వాడని తెలిపారు. ప్రస్తుత పరి స్థితుల్లో రైతులు గిట్టుబాటు ధర లభించక ఆత్మహత్యలు చేసుకోవాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు సలహాలిచ్చారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ హర్షిత, డాక్టర్ కాంతి శ్రీ, డాక్టర్ ఫిరోజ్ హుస్సేన్, మనగ్రోమోర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

రైతులకు ఘన సన్మానం

పులివెందుల టౌన్ : ఆరుగాలం కష్టించే రైతన్నలకు ప్రకృతి అన్ని విధాలా సహకరించాలని వైసిపి యువనేత డాక్టర్ వైయస్ అభిషేక్‌రెడ్డి ఆకాంక్షించారు. జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పులివెందుల వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ గోటూరు చిన్నప్ప, వైస్ చైర్మన్ సర్వోత్తమ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బాలగంగిరెడ్డి, గోపాల్ రెడ్డి, శంకరయ్య, రాజారెడ్డి, భూపాల్ రెడ్డి, పెద్ద సుబ్బరాయుడు, పెద్ద గంగిరెడ్డి, శ్రీనివాసులు, నాగిరెడ్డి, చిన్నగంగయ్య, రామాంజనేయరెడ్డి రైతులను ఘనంగా సత్క రించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి మహేశ్వర్‌రెడ్డి, బాలరామిరెడ్డి, భాస్కర్ రెడ్డి, పుష్పనాథ్‌రెడ్డి, రామ మల్లేశ్వరరెడ్డి, ఎర్రిపల్లె సర్పంచు పాల్గొన్నారు.

రైతులకు మిఠాయిలు పంపిణీ

వేంపల్లె : రైతులకు ఆమ్‌ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మిఠాయిలు పంపిణీ చేశారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా పొలాల్లో వరి పంట నూర్పిడి చేస్తున్న రైతులను వారు కలిసి వారికి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సం దర్భంగా ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా కో-ఆర్డినేటర్ రహంతుల్లా మాట్లాడుతూ దేశానికి వెన్నెముక అయిన రైతులకు ప్రభుత్వాలు ఎంత సాయం చేసినా తక్కువే అన్నారు. రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకులు మౌలాలి, పీరుబాషా, గౌస్, హబీబ్ పాల్గొన్నారు.



రైతుకు తీపి తినిపిస్తున్న నాయకులు

రాంగోపాల్‌రెడ్డికి మద్దతుగా టిడిపి ప్రచారం

చాపాడు : మైదుకూరు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో గురువారం పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మద్దతుగా టిడిపి నాయకులు ప్రచారం నిర్వహించారు. టిడిపి జిల్లా అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరామ్, రాంగోపాల్‌రెడ్డి (బావ) బసిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, జిల్లా మైనారిటీ అధికార ప్రతినిధి షేక్ అల్తాఫ్‌తో కలిసి పట్టభద్రులు, ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులను కలిసి ప్రచారం చేశారు. ప్రజా సమస్యలపై రాయలసీమ తరుపున వాణి వినిపించేందుకు భూమిరెడ్డి రాం గోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ప్రచారం చేశారు. కార్య క్రమంలో టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో మహిళ హత్య

ప్రజాశక్తి- ప్రొద్దుటూరు

పట్టణ పరిధిలోని సంజీవ నగర్‌కు చెందిన పుల్లమ్మ (45) అనే మహిళ శుక్రవారం దారుణ హత్యకు గురైంది .స్థానిక సమాచారం మేరకు.. పుల్లమ్మ దాదాపు పదేళ్లుగా ఒంటరిగా సంజీవ నగర్‌లో ఉంటోంది. స్థానింగా ఓ హోటల్‌లో పనిచేస్తూ నివాసముంటోంది. వివాహమైనప్పటికీ భర్త విడిగా ఉన్నట్లు సమాచారం. తినడానికి కూర ఏమైన అడుగుదామని పక్కింటి అబ్బాయి తలుపులు తెరవగా పుల్లమ్మ రక్తపు మడగులో పడి ఉందని స్థానికులు తెలిపారు. పోలీసుల విచారణలో వివరాలు తెలియాల్సి ఉంది.

నేడు సిఎంచే అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం పులివెందుల పట్టణంలో దాదాపు రూ.136.60 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. పబ్లిక్ హెల్త్ ఆధ్వర్యంలో రూ.50 కోట్లతో నిర్మించిన భూగర్భ నీటి పారుదల వ్యవస్థ, నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించనున్నారు. అలాగే రూ.37 కోట్లతో నిర్మించిన వైఎస్ఆర్ ఆర్‌టిసి బస్టాండ్‌ను, రూ.12.50కోట్లతో నిర్మించిన గార్బేజ్ ట్రాన్సుర్, పులివెందుల మోడల్ టౌన్ షిప్ పనులకు, కోటి 20 లక్షల రూపాయలతో నిర్మించిన వైయస్సార్ కూరగాయల మార్కెట్‌ను, మున్సిపాలిటీ పరిధిలోని రాయలపురం సమీపంలో ఏడు కోట్ల రూపాయలతో నిర్మించిన తీగల బ్రిడ్జిని, పట్టణంలోని అహోబిలాపురంలో నాడు-నేడు పథకం ద్వారా రూ.14 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల మెయిన్ పనులకు, పులివెందుల సమీపంలోని రింగురోడ్డులో కోటి రూపాయలతో నిర్మించిన జంక్షన్ పనులను ముఖ్య మంత్రి ప్రారంభించనున్నారు. అలాగే మూడు కోట్ల 90 లక్షల రూపాయలతో వైఎస్ఆర్ మెమోరియల్ పార్క్ పనులను ప్రారంభించనున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి, కడప ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి, శాసనసభ, శాసనమండలి సభ్యులు పాల్గొననున్నారు.

కట్టుదిట్టమైన భద్రత

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పులివెందుల పర్యటనలో భాగంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కలెక్టర్ విజయ్ రామరాజు, ఎస్‌పి అన్బురాజన్ పర్యటన ప్రదేశాలను పరిశీలించి, కట్టుదిట్టమైన మూడంచల భద్రత వ్యవస్థను ఏర్పాటు చేశారు.



నూతన బస్టాండ్ వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీ, అధికారులు

సిఎం పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి : ఎంపీ

పులివెందుల రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శని, ఆదివారాల్లో పులివెందుల నియోజకవర్గంలో సిఎం పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాలను శుక్రవారం ఎంపీ అవినాష్ రెడ్డి, పాడా ప్రత్యేక అధికారి అనిల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ వైసిపి ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పరిశీలించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ సిఎం నియోజకవర్గంలో పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారని వివరించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులతోపాటు వైసిపి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కోడి రమణ, అధికారులు పాల్గొన్నారు.

స్థలాల ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

అమృత్‌నగర్‌లో స్థలాలు ఆక్ర మిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం కార్యదర్శి సత్యనారాయణ కోరారు. ఆ మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ నజీర్ అహమ్మద్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ అమృత్‌నగర్‌లో 2018లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారని, అయితే అక్కడ కొందరు గ్రూపులుగా ఏర్పడి పేదవారి స్థలాలను కబ్జా చేసి లక్షల రూపా యలు డబ్బులు దండుకొని అమాయకులకు కట్టబెడుతున్నారని తెలిపారు. దీన్ని అరికట్టాలని ఆయన కోరారు. అమృత్‌నగర్‌లో సొంత స్థలాలు కలిగిన వారిని రకరకాలుగా భయపెడుతూ, వారి స్థలాలను కబ్జా చేసి యథేచ్ఛగా అమ్ము కుంటున్నారని ఆరోపించారు. సొంత స్థలాలు కలిగిన వారు ఫిర్యాదు ఇస్తే త్వరగా పరిష్క రించాలని, కబ్జాదారులపై కఠినచర్యలు తీసు కోవాలన్నారు. కబ్జా దారులు ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో వరుస ఆందోళనలు కొన సాగి స్తామని, అవసరమైతే నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు. కార్య క్రమంలో బాధితురాలు కె.లలితమ్మ , సిపిఎం నాయకులు పాల్గొన్నారు.



తహశీల్దార్‌కు వినతిపత్రాన్నిస్తున్న సిపిఎం నాయకులు

శరవేగంగా రహదారి మరమ్మతులు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

స్థానిక ప్రకాష్ నగర్ జగనన్న కాలనీ హౌసింగ్ లే అవుట్‌లో ప్రధాన రహదారికి శరవేగంగా మరమ్మతులు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ తెలిపారు. టిడ్కో గృమ నిర్మాణంతో భారీ వాహనాల రాకపోకల వల్ల దెబ్బతిన్న రహదారులకు జరుగుతున్న మరమ్మతులను శుక్రవారం కమిషనర్ పరిశీలించారు. ఇప్పటికి 70 శాతం మరమ్మతులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన పనులు త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ శ్రీనివాసులు, హౌసింగ్ సిబ్బంది, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న కమిషనర్ జగన్నాథ్

సిఎం రాకతో తనిఖీలు ముమ్మరం

ప్రజాశక్తి - వేంపల్లె

జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి జగన్ ఇడుపులపాయకు రావడంతో చెక్ పోస్టులు పెట్టి పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. శుక్రవారం మండలంలోని ఇడుపులపాయి వ్యవసాయ క్షేత్రానికి ముఖ్యమంత్రి జగన్ విచ్చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు స్థానిక గండి రోడ్డులోని పెట్రోలు బంకు వద్ద చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. ఎస్ఐ రఘురాం ఆధ్వర్యంలో పోలీసులు ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు. వీరన్నగట్టుపల్లె క్రాస్ వద్ద, ఇడుపులపాయ రహదారి చెక్‌పోస్టుల్లో ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రానికి వెళ్లే ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు. అనుమతి ఉన్న వాహనాన్ని అనుమతించారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

దుస్తులు బహూకరణ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు



దుస్తులను బహూకరిస్తున్న వెంకటన్న

ప్రపంచశాంతి కోసం జన్మించిన మహ నీయుడు ఏసు ప్రభు అని ఇంటర్నేషనల్ హ్యూమన్‌రైట్స్ ప్రొటె క్షన్ కౌన్సిల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేకల వెంకటన్న పేర్కొ న్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా తెలుగు చర్చి కౌన్సిల్ (టిసిసి) పాస్టర్లకు శుక్రవారం స్థానిక ఎన్‌జిఒ హోంలో నూతన వస్త్రాలను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభు సూచనలు అమలు పరచి, సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలన్నారు. కార్యక్రమంలో ఎన్‌జిఒ హోం అధ్యక్షులు రఘురామిరెడ్డి, టిసిసి ఉపాధ్యక్షులు శిలాస్, రత్నరాజు, మేకల రవి, శీనయ్య, రవికుమార్, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

ప్రజలపై దాడి చేయడమే టిడిపి లక్ష్యం

- కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో కొద్ది రోజులుగా టిడిపి నాయకులు ప్రజలపై దాడి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని, ఇది వారికి తగదని 32వ వార్డు వైసిపి కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి సూచించారు. స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు నివాసంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రొద్దుటూరులో శాంతియుత వాతావరణం నెలకొల్పుతామని, నీతులు చెప్పిన టిడిపి నాయకులు చేసేది ప్రజలపై దాడుల అని ఆరోపించారు. నియోజకవర్గంలో ప్రజలకు సేవ చేయాల్సింది పోయి దాడులకు దిగడం వారికే చెల్లిందన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు ప్రజలకు సేవ చేయడంలో ముందుంటే, టిడిపి నాయకులు ప్రజలపై దాడులు చేయడంలో ముందున్నారన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు పిట్టా బాలాజీ, గరిశపాటి లక్ష్మీదేవి, వైసిపి నాయకులు బండారు సూర్యనారాయణ పాల్గొన్నారు.

గంగాదేవిపల్లె రైతుకు అవార్డు

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలంలోని గంగాదేవిపల్లె గ్రామ యువరైతు సందిరెడ్డికి వ్యవసాయ ఉత్తమ వాట్సాప్ అడ్మిన్ అవార్డు లభించింది. అనంతపురం జిల్లా ఉరవకొండలోని జై కిసాన్ ఫౌండేషన్ వారు జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు ఓబులేసు చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సందిరెడ్డి మాట్లాడుతూ సామాజిక మాధ్యమ, వాట్సాప్ గ్రూప్, ఫేస్‌బుక్ ద్వారా అనేక మంది రైతులకు వ్యవసాయంలో కొత్త విషయాలను నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ఎప్పటి కప్పుడు తెలియజేసినందుకు అవార్డు వచ్చిందన్నారు. చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్‌లో ఇంకా ఎన్నో విషయాలను తెలుసుకుని రైతులకు వ్యవసాయంలో తోడ్పాటునందిస్తానని తెలిపారు. తన ప్రతిభను గుర్తించినందుకు జై కిసాన్ ఫౌండేషన్ వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలి

- 33వ వార్డు కౌన్సిలర్ శివజ్యోతి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని 33వ వార్డు కౌన్సిలర్ శివజ్యోతి ఆకాంక్షించారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని తన వార్డుకు చెంది పారిశుధ్య కార్మికులకు శుక్రవారం నిత్యావసర సరుకులతోపాటు కొంత నగదును అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ పొరుగువారిని ప్రేమించి వారి అవసరాలను తీర్చమని గొప్ప మానవతావాదాన్ని చాటిచెప్పే పండుగ క్రిస్మస్ అని కొనియాడారు. క్రైస్తవులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

అధ్వానం బస్టాండ్ ఆవరణం.. ప్రయాణికుల అవస్థలు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

పట్టణ పరిధిలోని ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణ అధ్వానంగా తయారైంది. దీంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. బస్టాండ్ మరుగుదొడ్లకు సంబంధించిన సెప్టిక్ ట్యాంక్ నిండి ఆవరణలోనే మురుగునీరు నిల్వ చేరింది. దీని నుంచి వచ్చే దుర్వాసన కారణంగా ప్రయాణికులు నిలువ లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. పట్టణ నడిబొడ్డున ఉన్న ఆర్‌టిసి బస్టాండ్‌కు నిత్యం వందల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించిన మరుగుదొడ్లలో నీటి కుళాయిలు కూడా లేకపోవడం గమనార్హం. అలాగే ఇంకుడు గుంతలు నిండి సెప్టిక్ ట్యాంక్ నీళ్ళు బయటకు ప్రవహిస్తూ చిన్నపాటి చెరువును తలపిస్తున్నాయి. బస్టాండ్ ఆవరణలోనే కాకుండా పక్కనే ఉన్న నగర పంచాయితీకి సంబంధించిన స్థలంలో కూడా ఈ మురుగు నీరు ప్రవహిస్తుండడంతో అక్కడ ఉన్న ఆటో స్టాండ్ వారు కూడా ఇబ్బందులకు గురికాక తప్పడంలేదు. మరుగుదొడ్ల మురుగు నీటికి సంబంధించి అటు మునిసిపాలిటీ అధికారులు గానీ ఇటు ఆర్‌టిసి అధికారులు కానీ పట్టించుకోలేదనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ప్రయాణికులు కోరుతున్నారు.



బస్టాండ్ ఆవరణంలో నిల్చిన మురుగునీరు

కుక్కల బెడద తప్పించరూ..!

ప్రజాశక్తి - లింగాల


కుక్కల బెడద తీవ్రంగా ఉందని, వాటి నుంచి తమను కాపాడాలని లింగాల ప్రజలు కోరుతున్నారు. లింగాల గ్రామంలో రహదారుల గుండా వెళ్లాలంటే కుక్కలను దాటుకొని వెళ్లాల్సిందేనని వాపోతున్నారు. పొరపాటున ఏమాత్రం ఏమర పాటుగా ఉన్నా వాటి దాడికి బలికావల్సిందేనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు స్కూల్‌కు వెళ్లాలంటే హడలిపోతున్నారని తెలిపారు. మహిళలు పనులకు వెళ్లాలంటే బెంబేలెత్తుతున్నారని తెలిపారు. పగలు, రాత్రి అని తేడాలేకుండా కుక్కలకు భయ పడాల్సి వస్తోందని పేర్కొంటున్నారు. ద్విచక్ర వాహనంలో వెళ్లే వారిని వెంబడిస్తున్నాయని తెలిపారు. దీంతో బైక్‌లో ఉన్న వారు భయపడి కిందపడి గాయాలపాలవుతున్నారని వాపోతున్నారు. అధికారులకు పలుమార్లు విన్నవించినా స్పందనలేదని గ్రామస్తులు తెలిపారు. సమస్యను ఎంపిడిఒ సురేంద్రనాథ్ దృష్టికి తీసుకెళ్లగా.. పులివెందుల మున్సిపల్ అధికారులకు సమాచారమిచ్చి, సిబ్బందితో వీధి కుక్కలను పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.



వీధుల్లో సంచరిస్తున్న కుక్కలు

ఆస్పత్రి నిర్మాణాన్ని వేగవంతం చేయండి

ప్రజాశక్తి - మైదుకూరు



వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

స్థానిక నంద్యాల రోడ్డులో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిలో నూతనంగా నిర్మిస్తున్న 30పడకల ఆస్పత్రి భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి సూచించారు. ఆ మేరకు శుక్రవారం ఆయన పనులను పరిశీలించారు. అనంతరం ఆస్పత్రి అభివృద్ధిపై వైద్యులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవ నాలను వీలైనంత తొందరగా, నాణ్యతతో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో డాక్టర్ కరిముల్లా, మున్సిపల్ కమిషనర్ రాముడు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని పివికి ఘన నివాళి

ప్రజాశక్తి - వేంపల్లె

భారత స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ప్రధాని పివి నరసింహారావు ఆర్థిక మాత్రికుడని మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ తులసిరెడ్డి పేర్కొన్నారు. పివి వర్ధంతి సందర్భంగా శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెసు పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఆరేళ్ల పాటు పార్టీ అభ్యున్నతికి పివి కృషి చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా భూ సంస్కరణలు చేపట్టారని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకుడు ధృవకుమార్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, మండల కన్వీనర్ నరసింహరెడ్డి, ఉత్తన్న, సత్తార్, బద్రీ, రాఘవయ్య, రామయ్య, శివ, శివారెడ్డి, వెంకటేష, సుబ్బరాయుడు పాల్గొన్నారు.



పివి నరసింహారావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తులసిరెడ్డి

రోడ్డు విస్తరణకే నిధుల్లేకపోతే మూడు రాజధానులు నిర్మిస్తారా

ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలోని వేంపల్లెలో నిధులు లేక రోడ్డు విస్తరణ, రోడ్ల భవనాల విశ్రాంతి భవనం, రైతు బజారుతోపాటు మౌలిక సదుపాయాల పనులు నిలిచి పోయాయని, ఈ పరిస్థితుల్లో మూడు రాజధానులు నిర్మిస్తామని వైసిపి నాయకులు డబ్బా కొట్టుకోవడం హాస్యాస్పదమని మాజీ ఎంపి డాక్టర్ తులసిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వేంపల్లెలో నిర్మాణం చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులను, రైతు బజారు, రోడ్లు భవనాల శాఖ అతిథిగృహం పనుల పురోగతిని తులసిరెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, సత్తార్, సుబ్బరాయుడు, సుబ్రమణ్యం, బద్రీ, రాఘవయ్య పాల్గొన్నారు.

రక్తదానం.. ఆపదలో ప్రాణదానం



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - వేంపల్లె

రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యోగాంజినేయులు తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్ఎస్-ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా రక్తదానం గొప్పదన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి యువకుడు రక్తదానం చేయాలని కోరారు. శిబిరంలో దాదాపు 40 మంది విద్యార్థులు రక్తదానం చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపకులు గంగధర్, బోగా పార్వతమ్మ రక్త సేకరణ సేవా సంస్థ కో-ఆర్డినేటర్ ఎం.వెంకటరెడ్డి, ఎన్ఎస్ఎస్ యూనిట్-2 అధికారి డాక్టర్ మల్లేశ్వరమ్మ, వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర, వృక్షశాస్త్ర విభాగాధిపతి శ్రీకాంత్‌రెడ్డి, లైబ్రరీ మాధవరావు, అధ్యాపకులు సుధాకర్, రాజారెడ్డి, ప్రసాద్, షఫీవుద్దీన్, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

డెంగీతో బాలుడు మృతి

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని నందలూరు పంచాయతీ దాసరిగడ్డకు చెందిన అరిగెల మదన్(5) అనే బాలుడు ఈనెల 20వ తేదీన డెంగీ జ్వరంతో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఆలస్యంగా అందిన సమాచారం మేరకు ఈనెల 16వ తేదీన మదన్‌కు జ్వరం రాగా రాజంపేటలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స కోసం చేర్పించారు. మెరుగైన చికిత్స కోసం తిరుపతిలోని ఆస్పత్రికి తరలించారు. బాలుడు పరిస్థితి విషమించడంతో తిరుపతిలోని మరో ఆస్పత్రిలో చేర్పించారు. కుమారిడి పరిస్థితి విషమంగా ఉందని తెలుసుకున్న తండ్రి కువైట్ నుండి ఈ నెల 20వ తేదీ ఉదయం చేరుకోగా, సాయంత్రం మదన్ మృతి చెందారు.



మృతి చెందిన మదన్

ప్రగతిని పరుగులుపెట్టిస్తా

- రూ.150 కోట్లతో 'కొప్పర్తి'కి పైప్‌లైన్
- రూ.905 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- రూ.13.60 కోట్ల చెన్నూరు చక్కెర పరిశ్రమ ఉద్యోగుల బకాయి విడుదల
- కమలాపురం బహిరంగ సభలో సిఎం జగన్

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా ప్రగతికి పునాదులు పడుతున్నాయని, కొప్పర్తి పారిశ్రామికవాడలో మౌలిక వసతుల కల్పన, జనవరి చివరి వారంలో జిందాల్ యాజమాన్యం జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు పనుల ప్రారంభోత్సవానికి హాజరవబోతున్నానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కడపలోని పెద్దదర్గా సందర్శన అనంతరం కమలాపురంలో నిర్వహించిన అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొని ప్రసంగించారు. జిల్లాలో ఆరు వేల ఎకరాల్లో కొప్పర్తి పారిశ్రామికవాడ అభివృద్ధి పరచడంతోపాటు మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టామన్నారు. కొప్పర్తిలోని వైఎస్ఆర్ ఇఎంసి, మెగా ఇండస్ట్రియల్ హబ్‌ల్లో పరిశ్రమల స్థాపన కారణంగానే భవిష్యత్‌లో మూడు లక్షల ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కొప్పర్తిలో రూ.277 కోట్ల పార్క్ అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. కొప్పర్తి నుంచి కృష్ణపట్నం పోర్టు రైల్వేటెర్మినల్, కార్గో, రూ.34 కోట్లతో ఎగ్జిక్యూటివ్ సెంటర్ నిర్మాణం వంటి సదుపాయా లను కల్పిస్తున్నామని తెలిపారు. కమలాపురం మున్సిపాలిటీని నగర పాలక పంచాయతీగా అప్‌గ్రేడ్ చేస్తున్నామన్నారు. రూ.34 కోట్లతో రాయలచెరువు నుంచి పాతకడప రోడ్డు గుండా కమలాపురం, రామనపల్లికి అనుసంధానం చేస్తున్నామని తెలిపారు. రూ.87 కోట్లతో కమలాపురం నుంచి పాత కడప వరకు బైపాస్‌రోడ్డు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రూ.39 కోట్లతో రైల్వేఓవర్‌బ్రిడ్జి, రూ.82 కోట్లతో భూసేకరణతో కలిపి పాపాఘ్నినదిపై బ్రిడ్జి, రూ.3.82 కోట్లతో కూడిన ఖాజీపేట కమలాపురం- సంబటూరు రహదారి పనుల్ని ఆగష్టు నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. రూ.22 కోట్లతో వల్లూరు-ఆదినిమ్మాయపల్లి-పుష్పగిరి రహదారి, రూ.ఎనిమిది కోట్లతో కోగటం-పాయసంపల్లి,రూ.82 కోట్లతో పాపాఘ్ని నదిపై బ్రిడ్జి పనులు చేపట్టనున్నామని తెలిపారు. రూ.213 కోట్లతో జిఎన్ఎస్ఎస్ ఫేజ్-1 లోని ప్యాకేజీ-2 పెండింగ్ పనుల్లో భాగమైన సర్వరాయసాగర్, వామికొండ సాగర్ డిస్ట్రిబ్యూటరీస్, డ్రెయిన్‌లను చేపడతామని, ఫలితంగా 35 వేల ఎకరాలు సాగులోకి వస్తాయని తెలిపారు. రూ93 కోట్లతో పురపాలక, పట్టణాభివృద్ధి, ప్రజారోగ్య పనులకు వెచ్చిస్తామన్నారు. రూ.36 కోట్లతో బిసి బాలుర గురుకుల పాఠశాల భవన నిర్మాణం, రూ.15కోట్లతో రాష్ట్ర సహకార బ్యాంకు కార్యాలయం ఏర్పాటు చేస్తామని తెలిపారు. కొత్త సంవత్సరంలో సంక్రాంతి పండుగ అనంతరం జిందాల్ పరిశ్రమ యాజమాన్యంతో కలిపి ఉక్కు పరిశ్రమ నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి హాజరవుతానని తెలిపారు. గత ప్రభుత్వం వృద్ధాప్య పింఛన్ రూ.1000 ఇచ్చే వారని, అది కూడా మూడు నెలలకు ఒకసారి చెల్లించేవారని, ప్రస్తుతం వైఎస్ఆర్ పెన్షన్ కానుక ప్రతినెలా ఇంటింటికీ వచ్చి ఇస్తున్నా రని తెలిపారు. ఇదేతరహాలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు కార్పొ రేషన్ రుణాల పేరుతో జన్మభూమి కమిటీలు లంచాలు తీసుకుని ఇష్టానుసారంగా గ్రామానికి ఇద్దరో, ముగ్గురికో ఇచ్చేవారని ఎద్దేవా చేశారు. గత పాలనలో అదే బడ్జెట్, ప్రస్తుతమూ అదే బడ్జెటేనని, వచ్చిన మార్పల్లా ముఖ్యమంత్రి మారడమేనని చెప్పారు. వ్యవస్థలో తెచ్చిన మార్పు కారణంగా ఎలాంటి వివక్షా, లంచాలకు ఆస్కారం లేకుండా డిబిటి విధానంలో అక్కచెల్లెమ్మల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. మూడున్నరేళ్ల తన పాలనలో మేనిఫెస్టోలోని 98శాతం హామీలను నెరవేర్చామన్నారు. ఎన్నికల ప్పుడు మాయమాటలు చెప్పి మేనిఫెస్టోలను చెత్తబుట్టలో పడేసే వారిలో మాయలో పడొద్దని చెప్పారు. 13.60 కోట్ల చెన్నూరు సుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగుల పెండింగ్ బకాయిలను విడుదల చేశామని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రారంభోత్సవాలు చేయడానికే వస్తానని పేర్కొన్నారు. అంతకుముందు కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథరెడ్డి ప్రసంగించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలం సురేష్, కడప ఎంపీ వైఎస్ అవి నాష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రఘురామిరెడ్డి, డాక్టర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ సుధారాణి, మేడా మల్లికార్జునరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వ్యవసాయ సలహాదారు తిరుపాల్‌రెడ్డి, ఆప్కోస్ ఛైర్‌పర్సన్ ఉషారాణి, జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమరనాధరెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



కమలాపురం సభలో మాట్లాడుతున్న జగన్

జగనన్న గృహాలు పూర్తయ్యేదెన్నడో?

- నత్తనడకన సాగుతోన్న నిర్మాణాలు
- 35 శాతం మాత్రమే పూర్తి



నత్తనడకన సాగుతున్న జగనన్న గృహ నిర్మాణాలు

ప్రజాశక్తి - రాయచోటి

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న పక్క గృహాలు జిల్లాలో నత్తనడకన సాగుతున్నాయి. జిల్లాలో 73,756 గృహాలు మంజూ రయ్యాయి. గృహాలు వేగవంతం చేయాలని వారంలో రెండు, మూడు రోజులు రాష్ట్ర గృహ శాఖ నుంచి సమీక్షలు నిర్వహించినా పనుల్లో వేగం కనిపిం చడం లేదు. గృహ నిర్మాణ శాఖ కాకుండా, ఇతర శాఖను కూడా ప్రత్యేక అధికారులుగా నియమించి నియమించారు. ఇతర శాఖ వారు బాధ్యతగా విధులు నిర్వహి స్తున్నప్పటికీ, గృహ నిర్మాణ శాఖలో ఆ బాధ్యతను గాలికి వదిలేస్తున్నారుని విమ ర్శలు వెల్లువెత్తుతున్నాయి. 35 శాతం మాత్రమే పూర్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా 496 లే అవుట్లు ఏర్పాటు చేశారు. లేఓట్లు, ఇతర 8182 గృహాలు మాత్రమే పూర్తయ్యాయి. ఇందులో బిలో బేస్ మెట్ లెవెల్ 22, 824, పునాదులు 21,084, గోడలు 7,093, స్లాబులు 7,9 46 వివిధ దశలలో నత్తనడకన సాగుతున్నాయి రాష్ట్ర ప్రభుత్వమే ఒక గృహానికి రూ.1.80 లక్షలు మంజూరు చేస్తుంది. పైగా 20 టన్నుల ఇసుకను ఉచితంగా ఇవ్వడంతోపాటు సిమెంటు ఒక బస్తా ధర రూ.229లతో 90 బస్తాలను, స్టీల్ కేజీ రూ.66లతో 480 కిలోల స్టీల్‌ను తక్కువ రేట్లతో లబ్ధిదారులకు అందజేస్తున్నారు. ఇన్ని సదుపాయాలు ప్రభుత్వం ప్రవేశపెట్టినప్పటికీ లబ్ధిదారులు గృహాలు వేగవంతం కావడం లేదంటే గృహ నిర్మాణ శాఖ వారు లబ్ధిదారులకు సరైన అవగాహన కల్పించకపోవడమే లోపమని పలువురు చర్చించుకుంటున్నారు. డిసెంబర్ చివరి నాటికి 23 వేల గృహాలు పూర్తి కావాలని లక్ష్యంకాగా జిల్లాలో ఇప్పటి వరకు 8,182 పక్కా గృహాలు మాత్రమే పూర్తి చేశారు. మిగిలిన గృహాలు పూర్తి చేయాలంటే ఇంకా ఎన్ని రోజులు సమయం పడుతుందో వేచిచూడాలి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు గృహ నిర్మాణ శాఖ అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకుని లక్ష్యాన్ని పూర్తి చేస్తారో వేచి చూడాలి.

వేగవంతం చేస్తాం

జిల్లాలో జగనన్న గృహాల నిర్మాణ పనులు వేగవంతం చేస్తున్నాం. రాష్ట్రంలో అన్నమయ్య జిల్లా 3వ స్థానంలో ఉంది. మండల హౌసింగ్ ఇంజినీర్‌తో సమీక్ష సమావేశాల్లో కూడా నిర్వహిస్తున్నాం. లక్ష్యాన్ని పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం.

- శివయ్య, హౌసింగ్ పీడీ, రాయచోటి.

కార్మిక ఉద్యమ బలోపేతానికి రాజీలేని పోరాటాలు

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి సుబ్బరావమ్మ



సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బరావమ్మ

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

కార్మిక ఉద్యమ బలోపేతం కోసం రాజీలేని పోరాటాలు చేపట్టాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ పిలుపునిచ్చారు. అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి ఆర్‌టిసి డిపో వద్ద ఉన్న ఆర్‌ఆర్ కల్యాణ మండపంలో శుక్రవారం రెండో రోజు సిఐటియు జిల్లా ప్రతినిధుల సభలో ఆమె ప్రసంగించారు. తిరుపతి జిల్లాలో కార్మిక సమస్యలు తీవ్రతరం అవుతున్నాయని, ప్రశ్నిస్తున్న వారిని వేధింపులకు గురి చేస్తున్నారని, నిర్బంధం తీవ్రత పెరిగిందని ఆమె ఆరోపించారు. టిటిడి, రైల్వే, విద్యుత్తు, పరిశ్రమలలో కార్మిక హక్కులు హరిస్తాయని ప్రశ్నించడానికి వీలు లేకుండా అణిచివేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మరింత అధికమైందని విమర్శించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయని ముఖ్యమంత్రి యజమానుల పక్షం వహిస్తూ, కార్మికుల హక్కులను కాల రాస్తున్నారని ఆరోపించారు. 15 సంవత్సరాల ముందే కనీస వేతనాల నిర్ణయం జరిగిందని, నేటికీ 70 షెడ్యూల్డ్ పరిశ్రమల్లో కనీస వేతనాల పెంపుదల జరగలేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న సంస్థల్లో సైతం కార్మికులకు న్యాయం జరగలేదని, వేతనాలు పెరగలేదని తీవ్రంగా విమర్శించారు. రెండు లక్షల 40వేల మంది కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ కార్మికుల్ని తొలగించాలన్న ప్రయత్నం అందులో భాగమేనని విమర్శించారు. జిల్లాలో లక్షలాదిమంది వలస కూలీలు పనిచేస్తున్నారని, వీరికి చట్టాలు వర్తించడం లేదని, శ్రమ దోపిడీ పెద్ద ఎత్తున జరుగుతోందన్నారు. రానున్న రోజుల్లో పారిశ్రామికరంగంలోనూ, ఆటో, బిల్డింగ్, వంటి అసంఘటితరంగాల్లో సైతం సిఐటియు బలపడాలన్నారు. అంగన్వాడీ, ఆశా లాంటి స్కీం వర్కర్లపై వేధింపులు తీవ్రం అవుతున్న నేపథ్యంలో కార్మిక ఉద్యమాలు పెరగడంతో పాటు బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా కన్వీనర్ ఎ.రామాంజులు అన్నమయ్య జిల్లాలో సిఐటియు నిర్వహించిన కార్యక్రమాల సమీక్షను, నిర్మాణ నివేదికను ప్రవేశపెట్టారు. జిల్లాలోని 28 ప్రాంతాలు పలు రంగాల నుంచి ప్రతినిధులు నివేదికపై చర్చలో పాల్గొని నివేదికను బలపరిచారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎం.బాలకాశి ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

రీ సర్వేలో విఆర్‌ఒ, సర్వేయర్ల పాత్ర కీలకం : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

వైఎస్ఆర్ జగన్‌నన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం కింద భూముల రీసర్వేలో విఆర్‌ఒలు, సర్వేయర్ల పాత్ర కీలకమని కలెక్టర్ గిరీష పిఎస్ తహశీల్దార్లను, సర్వే అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టోంట్‌లోని స్పందన హాల్‌లో వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంపై ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కలెక్టర్, రెవెన్యూ, సర్వే అధికారులకు భూముల రీసర్వే, పిఒఎల్ ఆర్ తదితర అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేసి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం కింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వంద ఏళ్ల తర్వాత గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో భూ రికార్డుల రీసర్వేకు పెద్దపీట వేసిందన్నారు. ఈ సమావేశంలో గ్రౌండ్ ట్రూతింగ్, రీసర్వేకి పడుతున్న సమయం మొదలైన అంశాలపై ఆయన అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రీసర్వే ఆలస్యం కావడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తహశీల్దార్లు, సర్వే అధికారులను ఆదేశించారు. భూమి లేని పేదలకు భూ పంపిణీ నిమిత్తం భూమి గుర్తించమని ఆదేశాలు జారీ చేశారు. దళిత, గిరిజనులకు శ్మశాన వాటిక ఏర్పాటు కోసం స్థలం గుర్తించాలని సూచించారు. భూ రికార్డుల శుద్ధీకరణ (పిఒఎల్‌ఆర్)కు సంబంధించి 7 నుంచి 10 రోజుల వ్యవధిలో కనీసం 50 సర్వేల లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. విఆర్‌ఒ, సర్వేయర్ ఒక గ్రామాన్ని మూడు నెలల వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. రీసర్వే పూర్తి అయిన గ్రామాల్లో ఏవైనా పొరపాట్లు దొర్లినా వాటిని ఆంధ్ర ప్రదేశ్ పట్టాదారు పాసుపుస్తకాలు చట్టం 1971 సెక్షన్ 3 సబ్ సెక్షన్ 3 ప్రకారం సంవత్సరం లోపల సరిదిద్దుకునే అవకాశం ఉందని తెలియచేశారు. ఈ మేరకు గ్రామాలు , మండలాలలో అవగాహన కల్పించాలన్నారు. ఈ ప్రక్రియలో, లబ్ధిదారుల ఆధార్ కార్డ్, ఫోటోలు మొదలైనవి సరిగ్గా ధృవీకరించ బడాలని పేర్కొన్నారు. సమావేశానికి జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, రాయచోటి, మదనపల్లె, రాజంపేట ఆర్‌డిఒలు, రంగస్వామి, మురళి, కోదండరామిరెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అవసరం

రాయచోటి : మానవత సేవా సంస్థ శాంతి సమ సమాజానికి నాంది అని మానవత అధ్యక్షులు కనపర్తి శివశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. సుండుపల్లి రోడ్డు మార్గంలోనున్న కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయంలో మానవత స్వచ్ఛంద సంస్థ సెక్రెటరీ వెంకట రమణ నాయుడు, చైర్మన్ ఆరమాటి శివగంగి రెడ్డి అధ్వర్యంలో విద్యార్థులకు నైతిక విలువల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో మెలగలన్నారు. పట్టుదలతో చదివితేనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు. ప్రతి విద్యార్థినిలో నైతిక విలువలు కలిగి ఉండడంతో పాటు సేవాతత్వం అనే లక్షణాలు కలిగి ఉండాలని చెప్పారు. కష్టాలలో ఉన్న వారి పట్ల సానుభూతి చూపించి ఆత్మస్థైర్యాన్ని అందించాలన్నారు. అనంతరం ఉత్తమ విద్యార్థులు హరిత, వందన, ఆశాలకు నగదు ప్రోత్సాహకాలతో పాటు మానవత ప్రశంస పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మానవత జిల్లా డైరెక్టర్ బ్రహ్మానందరెడ్డి, జిల్లా సెక్రెటరీ వెంకట్రామరెడ్డి, మాజీ అధ్యక్షులు వెంకటేష్, గౌరవ సలహాదారుడు వెంకటరమణ, మాజీ సెక్రెటరీ సుదర్శన్ రెడ్డి, సభ్యులు విశ్రాంత ఉపాధ్యాయుడు సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ శశికళ, టీచర్స్ రెడ్డిగీత, సరోజమ్మ, నాగేశ్వరి, అరుణ, రమా దేవి, రమణమ్మ, స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

ఉచిత దంత వైద్య శిబిరానికి స్పందన

పీలేరు: ఉచిత దంత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శుక్రవారం ఆర్టీసీ బస్టాండులో తిరుపతి హరిప్రియ దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత దంత వైద్య శిబిరాన్ని స్థానిక డిపో మేనేజర్ బండ్ల కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్ గణేష్ కుమార్ రెడ్డి, డాక్టర్ భాగ్యలక్ష్మి బృందం ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, దంత సమస్యల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో హెల్త్ కార్డ్ ఉద్యోగులతో పాటు 85 మంది ప్రయాణికులకు కూడా ఉచిత దంత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరిప్రియ దంత వైద్యశాల సిబ్బంది రాధాకృష్ణ, నాగరాజ, సోని, పసుపులేటి రమణ పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ మనూజకిరణ్‌రెడ్డి

విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆర్‌డిఒ ఎంఎస్ మురళి అన్నారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన ఏడేళ్ల లోపు బాలబాలికలకు ఫుట్‌బాల్, 14 ఏళ్ల లోపు బాల బాలికలకు బాల్ బ్యాడ్మింటన్ జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించారు. సాయంత్రం జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులతో ఆర్‌డిఒ మురళి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. అనంతరం ఎంపికైన విద్యార్థులతో మాట్లాడుతూ స్థాయిలో కూడా గెలుపొంది రాష్ట్ర స్థాయికి వెళ్లే విధంగా క్రీడాకారులు పెద్ద చూపాలని తెలిపారు. జిల్లా టీంకు ఎంపికైన బాలికల బాల్ బ్యాడ్మింటన్ టీంలో ఎం.కావేరి, ఎన్‌కేత్రీనాడి ప్రవల్లిక, ఏధరణి, ఏ.జైనాబ్, బి.వెంకటలక్ష్మి, టి.పూర్ణిమరెడ్డి, పి.నోమిత, టి.చంద్రముఖి, ఎస్.చందు ప్రియ, టి.జోషిక, ఏ.పల్లవి, ఎస్.చందన, బాలుర టీంలో కేసి.తేజేష్, ఎం.పూర్ణసాయి, పి.జస్వంత్, బి.తరుణ్, ఎస్.ముని జగదీష్, పి.భాను ప్రకాష్, టి.శివ, ఫిక్జాస్ అహ్మద్, వెంకట్, ఎం.ఉస్మాన్, అహ్మద్ షఫీ, యోగేశ్వర్ రెడ్డి, టి.హృదయ్, ఎం.మురళి ఎంపికయ్యారు.



ఆర్‌టిసి ఆర్‌ఎం జగదీష్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఆర్‌టిసి ఉద్యోగుల బకాయిలను తక్షణం చెల్లించాలి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ఆర్‌టిసి ఉద్యోగ కార్మికులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలన్నింటినీ తక్షణమే చెల్లించాలని కడప జోనల్ కార్యదర్శి సి.భాస్కర్ డిమాండ్ చేశారు. ఎపిపిటిడి ఉద్యోగ, కార్మిక సమైక్య రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ఆర్‌ఎం కార్యాలయం వద్ద దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉంచిన బకాయిలను చెల్లించాలని, ఇహెచ్ఎస్ సాధనలో ఆర్టీసీ వైద్యాన్ని పునరుద్ధరించి అకాల మరణాలను ఆపాలని అన్నారు. ఆర్‌టిసి కొత్త బస్సులు కొనుగోలు చేసి దశలవారీగా అద్దె బస్సుల స్థానంలో ఆర్టీసీ బస్సులను నడపాలని కోరారు. విద్యుత్ బస్సులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ నేరుగా ఆర్‌టిసికే ఇవ్వాలని అన్నారు. అద్దె బస్సు, ఔట్ సోర్సింగ్ డ్రైవర్ల విధానానికి స్వస్తి పలికి రెగ్యులర్ పద్ధతిలో నియామకాలు చేపట్టాలని అన్నారు. మహిళా ఉద్యోగ, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి ఎస్‌సి, ఎస్‌టి, బ్యాక్‌లాగ్ ఖాళీలన్నింటినీ భర్తీ చేయాలన్నారు. ప్రజల ప్రయోజనాల దృష్ట్యా రోడ్డు ఉన్న ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించి 12వ పిఆర్‌సి కమిషన్‌ను నియమించి, బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమోషన్ల సాకుతో 2096 మందికి నిలిపివేసిన పిఆర్‌సి ఫిక్సేషన్ అమలు చేయాలన్నారు. ఆర్‌టిసి అధికారులు తక్షణమే ఉద్యోగ, కార్మిక సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంల ఇతర యూనియన్లను కలుపుకొని పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్‌ఎం జగదీష్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అన్నమయ్య కన్వెనింగ్ కమిటీ సభ్యులు కెసిఎస్‌రెడ్డి, నాగార్జున, మురళీ పాల్గొన్నారు.

లింగ వివక్షత చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి-వీరబల్లి

సమాజంలో బాల, బాలికలు ఇద్దరూ సమానమేనని, మగ, ఆడబిడ్డల విషయంలో లింగ వివక్ష చూపరాదని, లింగవివక్షత నేరమని మండల అభివృద్ధి అధికారి మధుసూధనరెడ్డి అన్నారు. శుక్రవారం మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో లింగవివక్షత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. పిల్లల విద్యా విషయంలో వివక్షత మానినప్పుడే మంచి జరుగుతుందని చెప్పారు. బాల్యవివాహాలు, గృహహింస, బాలికల అత్యాచారాలపై మహిళలు గళంవిప్పినప్పుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు. కార్యక్రమంలో ఎపిఎం ఖాదర్ వలి, మండల సమాఖ్య సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పీలేరు

వచ్చే ఏడాది జనవరి 27, 28వ తేదీలలో 'భారత స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు పత్రికలు, జర్నలిజం పాత్ర' అనే అంశంపై నిర్వహించనున్న జాతీయ సదస్సు కరపత్రాలను శుక్రవారం పీలేరు సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి జిల్లా పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్స్‌తో కలిసి ఆవిష్కరించారు. కళాశాల తెలుగు విభాగం అధ్యాపకులు డాక్టర్ కె.శ్రీనివాసులురెడ్డి పంపిన సదస్సు ప్రతిపాదనలను భారత సాంఘిక శాస్త్రాల పరిశోధన మండలి, న్యూఢిల్లీ ఆమోదిస్తూ జాతీయ సదస్సును మంజూరు చేసినట్లు తెలిపారు. స్థానిక సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రతిష్టాత్మకంగా జరిపే ఈ సదస్సును అధ్యాపకులు, పరిశోధకులు, జర్నలిస్టులు, విద్యార్థులు కలిసి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైల్వేకోడూరు, మదనపల్లి, వాయల్పాడు, రాయచోటి ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపల్స్, సదస్సు సమన్వయకర్త శ్రీనివాసులురెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శివరామిరెడ్డి, అధ్యాపకులు భరణినాథ్ రెడ్డి, నారాయణస్వామి హరిప్రసాద్ పాల్గొన్నారు.



జాతీయ సదస్సు కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్స్

'సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం'

ప్రజాశక్తి - రాయచోటి

నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ గిరీష పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పట్టణ ప్రాంతాలలో జగనన్న లేఔట్ గృహ నిర్మాణ అంశంపై తహశీల్దార్లు, ఎంపిడిఒలు, హౌసింగ్ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రాంత లేఔట్లలోని ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా ఆయా నియోజకవర్గ వర్గాలలో ప్రారంభించిన వాటిలో ఇంకను 3192 ఇళ్లకు మ్యాపింగ్, జియో ట్యాగింగ్ పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే వారంలోగా మ్యాపింగ్, జియో ట్యాగింగ్‌ను పూర్తిచేయాలని ఆదేశించారు. మ్యాపింగ్ జియో ట్యాగింగ్ చేయడంలో ఉన్న ఇబ్బందులపై చర్చించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ల తెలిపిన సమస్యలను పరిష్కరించేలా డీఈలు, ఈఈలు దృష్టి సారించాలని ఆదేశించారు. మ్యాపింగ్ జియో ట్యాగింగ్ పూర్తిచేసిన అనంతరం సదరు వివరాలను పిఎంఎవై అర్బర్ వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని సూచించారు. వారం వారం ప్రగతిలో భాగంగా ఆర్‌సి నుంచి ఇళ్లను పూర్తి చేయడంలో భాగంగా తంబళ్లపల్లె 19 శాతం ప్రగతిలో వెనకబడి ఉందని, తదుపరి వారంలోగా నిర్దేశించిన లక్ష్యం మేరకు ప్రగతి సాధించాలని హౌసింగ్ డిఈ, మండల ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. గృహ నిర్మాణాలలో ప్రతివారమూ ఆయా దశలవారీగా తదుపరి దశస్థాయికి ఇళ్ల నిర్మాణం జరగాలని, ఈ మేరకు గృహ నిర్మాణ శాఖ కృషి చేయాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. సమావేశంలో హౌసింగ్ పీడీ శివయ్య, డిఆర్‌డిఎ పీడీ నారాయణ, ఆర్డబ్ల్యూఎస్, పిఆర్ ఎస్ఇలు ప్రసన్నకుమార్, సురేష్ కుమార్ పాల్గొన్నారు.

తొలగించిన పింఛన్లను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

వివిధ కారణాల ద్వారా తొలగించిన పింఛన్లను వెంటనే పునరుద్ధరించాలని రాజంపేట విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని దాదాపు 300 పింఛన్లు తొలగించారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల పింఛన్లు తొలగించారని తెలిపారు. తొలగించిన పింఛన్లు వెంటనే అన్నిటిని ఎటువంటి ఆంక్షలు లేకుండా పునరుద్ధరించాలని కోరారు. సంక్షేమ సారథి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని పేర్కొన్నారు. సామాజిక బాధ్యత ప్రభుత్వంపై ఉందని, కాబట్టి వివిధ కారణాలు చెప్పి సామాజిక పింఛన్లు తొలగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. 2016 చట్టం ప్రకారం సామాజిక భద్రత, వారి అవసరాలు, పరికరాలు అందించడం ప్రభుత్వం బాధ్యతగా తెలియజేస్తుందన్నారు. సమస్యపై సోమవారం కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తామన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై ర్యాలీ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు ధరించి పాఠశాల నుంచి పాత బస్టాండు కూడలి వరకు ర్యాలీ చేపట్టారు. హెల్మెట్ ధరించని వాహనదారులకు అవగాహన కల్పిస్తూ పుష్పగుచ్చాలు అందజేశారు. హెల్మెట్ ధరించిన వారిని ధన్యవాదాలు తెలియజేసి ప్రోత్సహించారు. పట్టణ ప్రజలకు ట్రాఫిక్ నిబంధనల పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఏజీఎం రమణయ్య, ప్రిన్సిపల్ బాలాజీలు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వలన ప్రమాదాలు నివారించవచ్చునని తెలిపారు. హెల్మెట్ ధరించి అతివేగాన్ని నియంత్రించుకోవడం ద్వారా తమ ప్రాణాలను కాపాడుకోవచ్చునని చెప్పారు. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల కో-ఆర్డినేటర్ కుటుంబరావు, డీన్ శివ శంకరయ్య, ప్రైమరీ ఇన్‌ఛార్జి శ్రీరామ్, స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం ఇన్‌ఛార్జి షబ్బీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పార్టీ బలోపేతానికి కృషి చేయండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- కలకడ

పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పనిచేయాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని స్థానిక శ్రీనివాస కాంప్లెక్స్ ప్రాంగణంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసే పార్టీని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని ప్రతి గ్రామంలో ఉన్న కార్యకర్తలు తమ వంతు కృషి చేసి ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో తిరిగి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడమే ఆశయంగా భావించాలని మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి, రామచంద్ర, ఎంపిటిసిలు సుజాత ,కృష్ణారెడ్డి,ఈశ్వర్‌నాయుడు, ముబారక్‌భాషా, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శిగా వసంత

తంబళ్లపల్లి : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎం.వసంతను స్కూల్‌గేమ్స్ జిల్లా కార్యదర్శిగా డిఇఒ రాఘవరెడ్డి నియమించారు. శుక్రవారం డిఇఒచే నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో స్కూల్‌గేమ్స్ కార్యదర్శిగా తనవంతు బాధ్యతను నిర్వహిస్తానని, క్రీడలను సమగ్రంగా నిర్వహించడానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు.

సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటా ఆనందం

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-బి.కొత్తకోట



సంక్షేమ గురించి ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరుస్తోందని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పిటిఎం మండలంలోని సంపత్తికోట సచి వాలయ పరిధిలోని కనుగు మాకులపల్లి, ముంత గోవులపల్లి, సంపతికోట గ్రామాల్లో నిర్వహిం చిన గడప గడపకు మన ప్రభు త్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతు న్నాయని అన్నారు. కుల, మతాల కతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో వై.ఎస్.జగన్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కార్యక్ర మంలో ఎంపిడిఒ గిరిధర్, ఎంపిపి మహమ్మద్, జడ్పిటిసి శివన్న, ఎంపిటిసిలు కిట్టన్న, మాజీ ఎంపిటిసి రమణ, జిల్లా ప్రచారకార్యదర్శి అయూబ్ బాషా, సంపత్‌కోట శ్రీనివాసులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** అర్హులకు సకాలంలో సంక్షేమ పథకాలు అందించే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. లక్కిరెడ్డిపల్లె 1,2 సచివాలయాల పరిధిలో ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అమీర్, ఉప సర్పంచ్ రాజారెడ్డిలతో కలసి రెండవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. లక్కిరెడ్డిపల్లెలో నాలుగు వరుసల రహదారి విస్తరణలో ఇళ్లు కోల్పోతున్న వారు వేంపల్లె తర హారలోనే పరిహారం అందించాలని ఆయనను కోరారు. విషయాన్ని శ్రీకాంత్ రెడ్డి కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడి న్యాయం చేయాలని కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. విడతల వారీగా సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మింపచేస్తామని ప్రజలకు హామీ నిచ్చారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటరామిరెడ్డి, అభివృద్ధి కమిటీ డైరెక్టర్ విజయభాస్కర్, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, వైస్‌ఎంపిపి సమరసింహారెడ్డి, గంగమ్మ ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, కో-ఆప్షన్ నెంబర్ సయ్యద్ అమీర్, ఉపసర్పంచ్ రాజారెడ్డి, ఎంపిటిసి సభ్యులు దస్తగిరి, శంకర్ నాయుడు, జగన్మోహన్ రెడ్డి, సర్పంచులు వెంకటనారాయణరెడ్డి, జనార్దన్‌రెడ్డి, మడలాధికారులు పాల్గొన్నారు.



వ్యవసాయ పొలాల వద్ద నిరసన తెలుపుతున్న జనసేన నాయకులు

రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రైతన్నలు ఎదుర్కొంటున్న సమస్యలు వైసిపి ప్రభుత్వానికి కనిపించలేదా అని టిడిపి నాయకులు శ్రీరామినేని జయరామనాయుడు ప్రశ్నించారు. జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతువ్యతిరేక విధానాలు నశించాలని స్థానిక రైతు భరోసా కేంద్రం ఎదుట రైతులు,టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరసన తెలిపారు. టిడిపి హయాంలో అర్హత కలిగిన ప్రతి రైతుకు సబ్సిడీపై యంత్రాలు, బిందు, తుంపర్ల సేద్యానికి పరిక రాలతోపాటు, యంత్ర పరిక రాలు, రైతురథం పథకం కింద ట్రాక్టర్లను అందించిందని తెలిపారు. కార్యక్ర మంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** రైతు సంక్షేమమే జనసేన పార్టీ ప్రధాన అజెండా అని, రైతు చిరునవ్వుతో ఉన్న రోజే నిజమైన పండుగ జనసేన పార్టీ రాయల దక్షిణ కోస్తా సమన్వయకర్త రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ సభ్యులు డాక్టర్ మై ఫోర్స్ మహేష్ అన్నారు. జాతీయ రైతు దినోత్సవ దినోత్సవం సందర్భంగా నిమ్మనపల్లి మండలంలో మహేష్ ఆధ్వర్యంలో జనసేన నాయకుల రైతులతో కలిసి వ్యవసాయ భూములను సందర్శించారు. కార్యక్రమంలో నాయకులు రామచంద్రారెడ్డి, నరసింహారెడ్డి, ఆర్‌జె.వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రామ్మూర్తి, ఆంజనేయులు, మల్లిక, శోభ, రూప, జ్యోతి, యువ నాయకులు గంగాధర్, శ్రీనాథ్, రమణారెడ్డి, మనోజ్, నాగేంద్ర, హర్ష ,దొబ్బిగానిపల్లి మనీ పాల్గొన్నారు. **టి.సుండుపల్లి :** .రైతుల సంక్షేమమే జనసేన పార్టీ లక్ష్యమని జనసేన నాయకులు రామా శ్రీనివాస్ తెలిపారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా సుండుపల్లె మండలంలో ఎడ్లబండ్ల ద్వారా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు మచ్చలక్ష్మీనారాయణ, వంటేరురాజా, సలీం,రఫీక్, వీరమహిళ రెడ్డిరాణి, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. **వీరబల్లి:** రైతుదినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని విఆర్‌డిఎస్ ఆధ్వర్యంలో పంచాయతీలోని వెంకట్రామరాజు అనే రైతును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైసిపి నాయకుడు నాగుర్‌రెడ్డి, టిడిపి బిసి నాయకుడు తుమ్మల రమేష్, సెరికల్చర్ అధికారులు నాగసుబ్బరాయుడు, గంగిరెడ్డి పాల్గొన్నారు. **కలికిరి :** రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించాలని కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎంకె జ్యోత్స్న పేర్కొన్నారు. తేదీన కిసాన్ దివస్ సందర్భంగా కెవికెలో ప్రకృతి వ్యవసాయం, మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతులు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ

పెద్దమండ్యం : మండలంలోని ఆదర్శ పాఠశాలలోని నిరుపేద విద్యార్థులుకు పోర్డ్ స్వచ్ఛంద సేవ సంస్థ లలితమ్మ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలోప్రిన్సిపల్ రామంజుల నాయక్ ఉపాధ్యాయుడు హరి, పోర్డ్ సంస్థ సభ్యులు నరసింహులు, రమణ రెడ్డెమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెంపకానికి 37 లక్షల చేప పిల్లలు

ప్రజాశక్తి-నందలూరు



సోమశిల వెనక జలాలలో చేపలు వదులుతున్న ఎంపిపి విజయభాస్కర్‌రెడ్డి

మండలంలోని సోమశిలవెనకజలాల ప్రాంతంలోని కోనాపురం, కన్యకాచెరువు, కర్లకుంటమడుగులో చిత్తూరు, తిరుపతి జిల్లాల మత్స్య క్షేత్రాలలో పెంచిన 37.20 లక్షల చేపపిల్లలు శుక్రవారం ఆయా ప్రాంతాల నీటిలో విడుదల చేసినట్లు అన్నమయ్య, తిరుపతి జిల్లా మత్స్యశాఖ అధికారులు సుస్మిత, చాంద్ భాషాలు పేర్కొన్నారు. కార్యక్రమానికి మండల అధ్యక్షులు మేడ విజయభాస్కర్ రెడ్డి హాజరైనట్లు తెలిపారు. మత్స్యశాఖ అధికారులు మాట్లాడుతూ సోమశిల వెనక జలాలలో 29 లక్షలు, కన్యకా చెరువులో 5.20 లక్షలు కర్లకుంట మడుగులో మూడులక్షల చేప పిల్లను నీటిలో వదిలామని అన్నారు. చేప పిల్లలను వదిలిన తర్వాత వేట నిషిద్ధమని చెప్పారు. నిబంధనలు పాటించ కుండా ఎవరైన అక్రమ చేపల వేటకు వెళితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అనుమతినిచ్చే వరకు వేటకు వెళ్ళకూడదని సూచించారు. కార్యక్రమంలో రాజంపేట ఫిషరీస్ డెవలప్మెంట్ అధికారి సుబ్బ నరసయ్య, జిల్లా వక్ఫ్‌బోర్డ్ కార్యదర్శి సయ్యద్ అమీర్, ఓర్సు శ్రీనివాసులు, లేబాక, టివిపురం నాయకులు అన్నంనాగేంద్ర, సుబ్బయ్య, శ్రీధర్, నాని , నందలూరు బెస్తసంఘం నాయకులు పాల్గొన్నారు.

ధరల నియంత్రణలో ప్రభుత్వం విఫలం : 'నల్లారి'



సమావేశంలో మాట్లాడుతున్న నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి -కలకడ

ధరల నియంత్రణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని టిడిపి పీలేరు నియోజకవర్గ ఇంచార్జి, జాతీయ ప్రధానకార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం మండలంలోని కోన, నడిపించెర్ల , కదిరాయ చెరువు పంచాయతీలలో ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నడ్డి విరిచే విధంగా ధరలు పెంచి పేద, మధ్య తరగతి ప్రజలను మభ్యపెడుతూ ఓట్ల కోసం ప్రజలను మోసం చేస్తుందని ఘాటుగా విమర్శించారు. ప్రజలకు నవరత్నాలతో నట్టేట ముంచుతూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్‌నాయుడు, మాజీ మండలపార్టీ అధ్యక్షులు మద్దిపట్లనాయుడు, దగ్గుపాటి వెంకటేశ్వరరావు, సర్పంచులు విశ్వనాథ నాయుడు, లక్ష్మీ ప్రసన్న, వెంకట రమణ, మాజీసర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, తిమ్మయ్య ,కాంతారావు, చంద్రమోహన్, నాయకులు బివి స్వామి, రామంజులు, కరీముల్లా, జిలాని భాష, అబ్దుల్ సుకుర్ పాల్గొన్నారు. **నందలూరు:** గ్రామాల అభివృది చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమవుతుందని టిడిపి మండల అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య , మండల క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ అన్నారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గం ఇంచార్జ్ బత్యాల చెంగల్ రాయుడు సూచన మేరకు ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నాగిరెడ్డిపల్లిలో టిడిపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బిసిసెల్ రాష్ట్రఉపాధ్యక్షులు తాటి సుబ్బరాయుడు, మండల ప్రధాన కార్యదర్శి గొబ్బిళ్ళ సుబ్బరాయుడు, నాగిరెడ్డిపల్లి గ్రామఅధ్యక్షులు గంధం గంగాధర్, నందలూరు సర్పంచ్ మొదపోతుల రాము, ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు జ్యోతి శివ, మండల ఉపాధ్యక్షులు చామంతి పెంచలయ్య, బి.యన్.శంకర్, కాశి గారి పెంచ లయ్య , నరేష్, బుర్ర సుబ్బరాయుడు, బీమా మునిస్వామి, జీవ శ్రీనివా సులు, జీవ రాజా పాల్గొన్నారు.

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐ

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ వినోద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఎస్‌పి ఆదేశాల మేరకు వెంకటేశ్వర జూనియర్ కళాశాల, మూడు రోడ్ల కూడలిలో మారకద్రవ్యాలు వాటి పరిణామాల గురించి తెలిపే ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చాలామంది యువత మారకద్రవ్యాలు వాడడం వలన చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోతున్నారని, అలాగే విద్య ఉద్యోగాలకు దూరమవుతూ తమ జీవితాలను చెడు దారికి మళ్ళిస్తున్నారని అన్నారు. గుట్కాలు, గంజాయి, డ్రగ్స్ వాడటం వల్ల చాలామంది యువత చిన్న వయసులోనే జీవితాలు కోల్పోతున్నారని అన్నారు. ఎక్కడైనా గంజాయి గుట్కాలు కనిపిస్తే 100 ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అధ్యాపకులు విద్యార్థులకు అవగాహన కల్పించాలని, యువత ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకొని అభివృద్ధి బాటలోకి వచ్చి తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాలని అన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాంప్రసాద్, పోలీసులు పాల్గొన్నారు.

యంత్రాలతో సేద్యం సులభతరం

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

రైతులు యంత్రాలను ఉపయోగించి వ్యవసాయాన్ని సులభతరంగా చేసుకోవచ్చని జన్డియర్ ట్రాక్టర్ కంపెనీ మేనేజర్ మహేష్ తెలిపారు. శుక్రవారం తంబళ్లపల్లెలో రైతులకు యంత్రాల వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. జన్డియర్ ట్రాక్టర్ల గురించి కంపెనీ సూచించిన మెలకువలు, ఉపయోగాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కంపెనీ డిమాన్ట్రేటర్ శ్రీకాంత్, అసిస్టెంట్ డిమాన్ట్రేటర్ ప్రకాష్ కంపెనీ మేనేజర్‌మహేష్, ఏరియా కంపెనీ ప్రతినిధి శివరామిరెడ్డి పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డ్ వైస్ చైర్మన్‌కు సన్మానం

ప్రజాశక్తి-పెద్దమండ్యం

జిల్లా మైనార్టీ వక్ఫ్‌బోర్డ్ వైస్ చైర్మన్ రషీద్‌బేగంను శుక్రవారం కలిచెర్ల బడేమాఖాన్ దగ్గర కలిచెర్ల గ్రామప్రజలు దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ప్రభుత్వఖాజీ ఎస్ఎమ్‌డి ఇష్మాయేల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రషీద్ బేగం మాట్లాడుతూ మైనార్టీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ మెంబర్ ఖాదర్‌వలి, జమియా మసీదు ముతవల్లి అజంతుల్లా, మదేమఖాన్ జమాయత్‌షబ్బీర్, ఖాదరవల్లిమెరాజ్ వల్లి, అల్తాఫ్, సర్పంచ్ భాష, విశ్వనాథ్‌రెడ్డి ,ఎంపిటిసి జయరామ్,అమీనా, కలిచెర్ల గ్రామస్తులు సయ్యద్ రషీదభాను, అబ్దుల్ ఆజాద్మధుకర్ ఆచారి, చంద్రారెడ్డి, వైసిపి నాయకులు కోసూరి రామకృష్ణ, రెడ్డెప్ప రెడ్డి షాదిక్ వల్లీ పాల్గొన్నారు.

ఎంపీ నిధులతో తాగునీటి సౌకర్యం :ఎంపిపి

ప్రజాశక్తి-కలికిరి

ఎంపీ నిధులతో దూదేకుల వారి పల్లిలో త్రాగునీటి సౌకర్యం కల్పిస్తున్నట్లు ఎంపిపి నూర్జహాన్ తెలిపారు. మండలంలోని మున్నోళ్ల పల్లి పంచాయతీ దూదేకులవారి పల్లెలో ఎంపి నిధులతో మంజూరైన తాగునీటి బోరుబావికి ఎంపిటిసి షాహినా ఇనాముల్లా ఆధ్వర్యంలో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో అన్ని విధాల రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని అన్నారు. మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు కోసం నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. పత్తెగడ పంచాయతీ అభివృద్ధి కోసం రూ.50 లక్షలు మంజూరు అయ్యాయని త్వరలో అక్కడ అభివృద్ధి పనులు ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు అగ్ర మొహిద్దిన్, వేంపల్లి బాలాజీ, ఫయాజ్ పాల్గొన్నారు.

పశువులకు ముద్దచర్మ టీకాలు

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని 13 పంచాయతీలలో సుమారు 5వేల పశువులకు ముద్ద వ్యాధి చర్మ టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారి ప్రవీణ్ కుమార్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలోతెలిపారు. ముద్దవ్యాధి టీకాలు వేయడం వల్ల పశువులలో వ్యాధినిరోధకశక్తి పెరుగుతుందని అన్నారు. టీకా పనిచేయడానికి సుమారు 20 రోజులు సమయం తీసుకుంటుందని తెలిపారు. పశువుల యజమానులు వ్యాధి బారిన పడిన పశువును మంద నుండి వేరు చేసి ఉంచాలని సూచించారు. ఆరోగ్యవంతమైన పశువుల మందలోనికి రానీయకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. రైతులు సకాలంలో మండల కేంద్రంలోని పశువు వైద్యశాలకు సమాచారం తెలపాలన్నారు. పశు వైద్యకు అధికారులు ఇచ్చే సలహాలు, సూచనలు పాటించి పశువులను వ్యాధి బారిన పడకుండా కాపాడుకోవాలన్నారు.

సిఎం రాకతో ప్రయాణికులకు తిప్పలు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

కడప జిల్లాలో సిఎం పర్యటనకు ఆర్‌టిసి బస్సులను ఉపయోగించుకోవడంతో రాయచోటి పరిసర ప్రాంత ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని ఎస్ఎఫ్ఐ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు పల్లంజాన్ ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పల్లె వెలుగు బస్సులు లేకపోవడంతో నిత్యం పాఠశాలలు, కళాశాలలకు పల్లెల నుంచి వెళ్లే విద్యార్థులు అవస్థలు పడ్డారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజా రవాణాను ఉపయోగించడంతో బస్సులు లేక పట్టణానికి వచ్చిన విద్యార్థులు, ప్రయాణికులు బస్టాండ్‌లోనే కాపలా కాసి ప్రవేటు వాహనాలకు సంప్రదించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఈ విషయంపై ఆర్టీసి అధికారులకు ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానాలు చెబుతున్నారని అన్నారు.

ఎంఆర్‌పిఎస్ నాయకుడు మృతి

ప్రజాశక్తి-సుండుపల్లి

ఎంఆర్‌పిఎస్ మాజీ మండల అధ్యక్షుడు పాపన్నవారిపల్లెకు చెందిన ఓబులేసు శుక్రవారం సాయంత్రం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. గత పది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి తిరుపతి సిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు కర్నూలు ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యం చేస్తుండగా ఆరోగ్యం కుదుట పడిందని ఇంటికి తిరిగి వచ్చారు. మెరుగైన వైద్యం చేయించుకోవాలని వైద్యులు సూచించడంతో శుక్రవారం ఉదయం కర్నూలుకు వెళుతుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు బంధువులు పేర్కొన్నారు. ఓబులేసు మృతిపై పలు ప్రజాసంఘాలు, దళితసంఘాల నాయకులు సంతాపం తెలిపారు.

మూగజీవి ప్రాణాలు కాపాడిన వాహనదారులు

తంబళ్లపల్లి : బండరాళ్ళ మధ్యలో ఇరు క్కుపోయి ఒక పాడిఆవు ప్రాణా పాయ స్థితిలో కొట్టుమిట్టా డుతుం డగా వా హన చోదకులు కాపా డిన సంఘటన శుక్రవారం మండలంలో జరిగింది. కోసవారిపల్లి పంచాయతీ జొన్న చేను పల్లికి చెందిన కనకమ్మ పాడిఆవులను మేతకోసం సమీప గుట్టలోకి వెళ్ళింది. అందులో ఒక పాడి ఆవు బండరాళ్ళ మధ్యలో ఇరుక్కు పోయింది. ఆ దారిలో ద్విచక్రవాహ నంలో వెళ్తున్న తంబ ళ్లపల్లె చెందిన ఎం.శేఖర్ దేవర, బురుజుకు చెందిన సుబ్బారెడ్డిలు గుర్తించి ఆవును కాపాడేందుకు ప్రయత్నం చేశారు. గంటపాటు శ్రమించి పాడి ఆవును కాపాడారు.

ఇబ్రహీం హత్యకు కారకులను శిక్షించాలి

ప్రజాశక్తి - రాయచోటి

నరసరావుపేటకు చెందిన షేక్ ఇబ్రహీం హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించి, వారి కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం చెల్లించాలిని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు .శుక్రవారం డిప్యూటీ తహశీల్దార్ రామాంజనేయులుకు టిడిపి నాయకులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఖాదర్ బాష మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఏర్పడిన మూడున్నరేళ్లల్లో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో ముస్లిం మైనారిటీ ఆస్తులు ధ్వంసం చేయడం, వక్ఫ్ ఆస్తులు కబ్జా చేయడం వంటి చర్యలకు పాల్పడ్డారని వాపోయారు. వాటిపై ప్రశ్నిస్తే వారిని దారుణంగా హింసించడమే వైసిపి నాయకులు పనిగా పెట్టుకున్నారని పేర్కొన్నారు. నంద్యాల నివాసి అబ్దుల్ సలాం ఎవరికి కీడు చేసినవ్యక్తి కాదని ,అటువంటి వ్యక్తిపై నిందలు మోపి అతని కుటుంబం మొత్తాన్ని అవమానం చేయడంతో భరించలేక రైలు పట్టాలపై పడి ఆత్మహత్య చేసుకోవడం దారుణమని వాపోయారు. హాజీర అనే మహిళను అత్యాచారం చేసి హత్యకు ప్పాడినట్లు ఆధారాలున్నా ఇంతవరకు కూడా దోషులను పట్టుకోలేదన్నారు. ఇలా చాలా దారుణాలకు వైసిపి నాయకులు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఇబ్రహీం కుటుంబానికి తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ అండగా నిలబడుతుందన్నారు. వైసిపి ప్రభుత్వం ముస్లిములు పక్షపాతి కాదని, భక్షపాతి అని తెలుసుకోవాల్సిన అవసరముందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో యావత్తు ముస్లిములు ఓటు ద్వారా వైసిపికి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది అన్నారు. కార్య క్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాదరవల్లి, జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు అమీర్ జాన్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు అతవుళ్ళ, ఐదవవార్డు అధ్యక్షులు ఇలియాస్, కార్యదర్శి మల్‌సూర్, బిసి నాయకుడు ప్రభాకర్ పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మండలంలోని ఆరోగ్యవరం వైద్య కేంద్రంలో సెమీ క్రిస్మస్ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ వెస్లీ మాట్లాడుతూ రోగుల పట్ల సహృదయంతో మెలగాలన్నారు. రోగులకు అత్యుత్తమ సేవ అందించడానికి మెడికల్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. 110 ఏళ్ల చరిత్ర కలిగిన ఆరోగ్యవరం మెడికల్ సెంటంలో ఎందరో రోగులకు సేవ చేశామని తెలిపారు. ఇక్కడ పని చేసే సిబ్బంది రోగుల పట్ల చూపించే ఆప్యాయత ఎనలేనిదని వివరించారు. క్రిస్మస్ వేడుకలలో డైరెక్టర్ వెస్లీ కుటుంబ సభ్యులు పాల్గొని ఆరోగ్యంవరం మెడికల్ సెంటర్‌లో పని చేసే సిబ్బందికి వివిధ రకాల బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆరోగ్యవరం మెడికల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. అనంతరం ఆరోగ్యవరంలో ఆర్టిఫియల్ ఇంటిలిజెన్స్ ఎక్స్‌రే డయాగ్నస్టిక్ సిస్టమ్‌ను వెస్లీ ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో డయాగ్నస్టిక్ సిస్టమ్ ఏర్పాటు చేశామన్నారు. ఈ ఎక్స్ రే సిస్టమ్ ద్వారా ముందస్తుగా కేన్సర్, కోవిడ్ లక్షణాలు గుర్తించవచ్చన్నారు. బోన్ ఫ్యాక్చర్ ఎంత స్వల్పంగా ఉన్న గుర్తించడం, టిబి తదితర వ్యాధులను సులభంగా గుర్తించవచ్చని పేర్కొన్నారు.

రైల్వేకోడూరు విస్డమ్ స్కూల్లో...

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

పట్టణంలోని గాంధీనగర్ లో గల విస్డమ్ విద్యాసంస్థలలో కరస్పాండెంట్ డాక్టర్ టి.ప్రదీప్, డైరెక్టర్ టి.మదన్మోహన్ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ మోహన్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. కస్పాండెంట్ ప్రదీప్ ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన చరిత్రను విద్యార్థులకు వివరించారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి.ప్రియాంక విద్యార్థులు పాల్గొన్నారు.



సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ లీలా మాధవి

చెత్త నుంచి సంపద సృష్టించాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండల పరిధిలోని సంపద తయారీ కేంద్రాల నుండి ఎరువులను తయారు చేసి సంపదను సృష్టించాలని ఎంపిడిఒ లీలా మాధవి అన్నారు. శుక్రవారం అగ్రహారం పంచాయతీలోని సంపద తయారీ కేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి మంజుల తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ప్రతి పంచాయతీలో ఉన్న సంపద తయారీ కేంద్రాలు నుండి ఎరువులను తయారు చేసి పంచాయతీకి ఆదాయాన్ని సృష్టించాలని తెలిపారు. పారిశుధ్య కార్మికులు ప్రతిరోజు పల్లెల నుండి చెత్తను సేకరించి సంపద తయారీ కేంద్రాలకు తరలించి తడి చెత్త, పొడి చెత్త ను వేరు చేయాలని అన్నారు. వేరు చేసిన చెత్త నుండి వర్మీ కంపోస్ట్ ఎరువులను తయారు చేసి, వాటిని స్థానిక రైతులకు విక్రయించి గ్రామ అభివృద్ధికి ఉపయోగించాలని పేర్కొన్నారు. ఇందులో స్థానిక సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ప్రధాన పాత్ర పోషించాలని సూచించారు. డంపింగ్ యార్డులను సుందరంగా తీర్చిదిద్దాలని అన్నారు. కొన్ని డంపింగ్ యార్డ్‌ల వద్ద మందు బాబులు మద్యం సేవించి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, వీరిపై పోలీసులు నిఘా ఉంచి ప్రభుత్వ సంపదను కాపాడడానికి దోహదపడాలని తెలిపారు. నిత్యం మండల అధికారులు సంపద తయారీ కేంద్రాలను పర్యవేక్షిస్తామని చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీకార్యదర్శి మంజుల, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోండి : 'చింతల'

ప్రజాశక్తి -కలకడ

విద్యార్థులకు ప్రభుత్వం అందించే ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకొని విద్యాభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే చింతలరామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కలకడ ఆదర్శ పాఠశాలలో మండలంలోని అన్ని పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసే కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులు పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను ఇళ్ల వద్ద చదువుకునేందుకు వీలుగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ట్యాబ్‌లు పంపిణీ చేసి విద్యను సులభతరం చేసేందుకు అవకాశాన్ని కల్పించారని అన్నారు. ప్రతి ట్యాబ్ ధర 14 వేల నుండి 15 వేల రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. ట్యాబ్‌లను విద్యార్థులు పరిపూర్ణంగా వినియోగించుకుని పాఠ్యాంశాల అంశాలను క్షుణ్ణంగా అర్థమయ్యే విధంగా చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీదేవి రవికుమార్, కలికిరి మార్కె టింగ్‌యార్డ్ కమిటీ చైర్మన్ రవికుమార్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ కమలాకర్ రెడ్డి ,మోడల్ పాఠశాల కమిటీచైర్మన్ మస్తాన్‌అహ్మద్, సర్పంచులు రాజగోపాల్‌రెడ్డి, ప్యారిజాన్, ఎంపిటిసిలు కృష్ణారెడ్డి, ఈశ్వర్ నాయుడు, నూర్‌బీ, ముబారక్‌భాషా, డిఇఒరాఘవరెడ్డి ,ఎంఇఒ మునీంద్ర నాయక్, ఎపిఒ చెన్నకేశవులు, ఎపిఎం రమేష్, ప్రిన్సిపల్ అనిత, ప్రధానోపాధ్యాయురాలు కిరణ్మయి, శ్రీనివాసులురెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇచ్చింది గోరంత..చెప్పేది కొండంత

లక్కిరెడ్డిపల్లి : వైసిపి ప్రభుత్వం పేదల అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇచ్చేది గోరంత చెప్పేది కొండంత అన్నట్లుగా ఉందని లక్కిరెడ్డిపల్లి టిడిపి సర్పంచ్ అహల్య అన్నారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ నుంచి మాకుటుంబానికి ఇచ్చింది 32,810 రూపాయలు అయితే మాకు ఇచ్చిన పత్రంలో 4.36 లక్షలు పత్రం ఇచ్చారని అన్నారు. టిడిపి సభ్యులకు కూడా ఎంతో ఇచ్చినట్టు వైసిపి నాయకులు గొప్పలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో పథకాలు అందరికీ అందాయని, ఈ ప్రభుత్వంలో కూడా అందరిలాగే మాకు కొంతమేరకు పథకాలు అందాయని తెలిపారు.

అన్నమాచార్య కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్

ప్రజాశక్తి - రాజంపేట

రాజంపేటలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న జె.శ్రీరంగనాయకులుకు అనంతపురం జెఎన్‌టియు వారిచే పిహెచ్‌డి ప్రదానం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ఎం.వి.నారాయణ తెలిపారు. మిటగేషన్ ఆఫ్ ఎస్.ఎస్.ఆర్ ప్రాబ్లమ్ విత్ ప్యాక్స్ డివైసస్ అండ్ జి.సి.ఎస్.సి యూజింగ్ పిఐ అండ్ టిఎస్ ఫజ్జీ కంట్రోల్స్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు డాక్టరేట్ ప్రధానం జరిగిందని అన్నారు. అనంతపురం జెఎన్‌టియు ప్రిన్సిపల్ డాక్టర్ పి.సుజాత ఆధ్వర్యంలో పిహెచ్‌డి చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. వీరి పరిశోధనను పవర్ సిస్టమ్ ట్రాన్సిమిషన్ లైన్ ఫాల్ట్ క్లియరింగ్ లో ఉపయోగపడుతుందని తెఇపారు. కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ చొప్పా గంగిరెడ్డి, చైర్మన్ డాక్టర్ సి.రామచం ద్రారెడ్డి, వైస్ ఛైర్మన్ చొప్పా యల్లారెడ్డి, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్‌రెడ్డి, ఇఇఇ విభాగాధిపతి డాక్టర్ ఎం.పద్మలలిత, డీన్స్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక బృందం శ్రీరంగనాయకులును అభినందించారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీగా రాంగోపాల్‌రెడ్డిని గెలిపించండి

ప్రజాశక్తి-నందలూరు

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీగా భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి అభ్యర్థించారు. శుక్రవారం స్థానిక శ్రీ అన్నమాచార్య అకాడమీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్ అధ్యక్షతన ప్రచార కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పాఠశాల యాజమాన్యం, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఆమెను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి యల్లటూరు శివరామరాజు, బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటి సుబ్బరాయుడు, మండల టిడిపి నాయకులు తోట శివశంకర్, గొబ్బిళ్ళ సుబ్బరాయుడు, చామంచి పెంచలయ్య, కానకుర్తి వెంకటయ్య, గౌస్ బేగ్, కొండిశెట్టి సుదర్శన్, శేషయ్య, రాచయ్య, కృష్ణయ్య, పోలి శివకుమార్, శేషారెడ్డి,నాగేంద్ర, రాజేష్ వర్మ, ఆకుల వెంకటేష్, సుబ్బరాయుడు, వినోద్ రెడ్డి పాఠశాల యాజమాన్యం ఏనుగుల బాలాంజనేయులు, మాడపూరి హేమలత, సమ్మెట ఉమామహేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్



కొండగొర్రెను చంపిన నిందితులతో అటవీశాఖ అధికారులు

కొండగొర్రెను చంపిన కేసులో ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని రాచపల్లి పంచాయతీ నాయునివారిపల్లి అటవీ ప్రాంతంలో కొండగొర్రెను వేటాడిచంపిన కేసులో శుక్రవారం ముగ్గురిని అరెసు చేసినట్లు అటవీ అధికారులు తెలిపారు. గ్రామంలోని కొంతమంది ఇటీవల కొండ గొర్రెను వేటాడి చంపి మాంసాన్ని విక్రయించనట్లు సమాచారం రావడంతో దాడి చేసి నిధులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుల నుంచి అరకిలో ఎండబెట్టిన మాంసాన్ని స్వాధీనం చేసుకున్నామని, మరో ముగ్గురు నింది తులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. మాంసాన్ని పరిశీలన నిమిత్తం వెటర్నరీ ఆసుపత్రికి పంపి, పట్టుబడిన నిందితులను రిమాండుకు తరలిస్తున్నట్లు వెల్లడిం చారు. కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.